THE ANDHRA PATRIKA - MADRAS.

Reg. No. M. 1118 4 పేజీలు వెల 1 అణా.

ఒక పెద్ద ప్రాజెక్టుకు ఇప్పటి ప్రణాళికలోనే స్థానం: సంజీవరెడ్డిగారి ప్రకటన

—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

సంపుటం 40. సంచిక 340 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సోమవారము 15-3-1954

ఎమ్మిగనూరు చేనేత కేంద్రానికి ప్రత్యేక గ్రాంటు: పరిశ్రమల మంత్రి హామీ.

—2 వ పేజీ

గుంటూరు కలెక్టర్ ఆఫీసులో హైకోర్టు స్థాపనకు ప్రభుత్వ నిర్ణయం

పెద్ద కరెన్సీ నోట్లు

వెయ్యి, 5 వేలు, 10 వేల నోట్ల జారీకి రిజర్వుబ్యాంకు నిర్ణయం: వాటి వర్ణన

బొంబాయి, ఏప్రిల్ 14: 1954 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి రిజర్వు బ్యాంకువారు వెయ్యి, ఐదు వేలు, పదివేలు, రూపాయల నోట్లను తమ అన్ని కార్యాలయాల నుంచి జారీచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇందులో వెయ్యిరూపాయలనోటు కి అంగుళాల పొడుగు, 6 అంగుళాల వెడల్పుగా వుంటుంది. ఒక అంగుళం లో 2½ వేలో, 8 వేలో వంతు దళం గా వుంటుంది. ఈ ఎడమ ప్రక్క అశోక స్థంభం (వాటర్ మార్క్) కొటారి అలల, అలలుగా పూజలు వుంటాయి. ముందువైపు కుడిప్రక్క భారతీయ చిత్రరీతుల మధ్య హత్తి బడిన అశోకస్థంభం యొక్క అగ్రం వుంటుంది. గోధుమవర్ణం పూజలలో ఇది ప్రాధాన్యమై వుంటుంది. ఇంగ్లీషు, హిందీ అక్షరాలలో దీనిమీద వెయ్యి రూపాయలు అనిమ్యాగా పెద్దఅక్షరాలలో అచ్చొత్తుతారు. అంకెలలో అరబ్బీ అంకెలు కూడా వేస్తారు. వెనక ప్రక్క గుండ్రని గోధుమవర్ణపు అంచులో తెలుగూ దేవనాగరి లిపులలో వెయ్యి రూపాయలు అనిమ్యాగా పెద్దఅక్షరాలలో అచ్చొత్తుతారు. అంకెలలో అరబ్బీ అంకెలు కూడా వేస్తారు. వెనక ప్రక్క మధ్య గోధుమవర్ణపు అంచులో తెలుగూ దేవనాగరి లిపులలో వెయ్యి రూపాయలు అనిమ్యాగా పెద్దఅక్షరాలలో అచ్చొత్తుతారు. అంకెలలో అరబ్బీ అంకెలు కూడా వేస్తారు. వెనక ప్రక్క మధ్యగా రిజర్వుబ్యాంకు [illegible] ఇంద్రధనుస్సు రంగులలోవుండి [illegible] జారిజ, రామరామ పడిమ [illegible] నీలంగాను కన్పిస్తుంది.

[illegible] వేల రూపాయల నోటు

[illegible] వేల రూపాయల నోటుగూడా, వెయ్యి రూపాయల నోటంతే వుంటుంది. దళిపరిగూడా అంతే, నోటు కుడి ప్రక్క అశోకస్థంభం వాటర్ మార్క్ వుంటుంది. ఈ వాటర్ మార్క్ లో వెయ్ వేలరూపాయలు అన్న మాటలు పైన, రిజర్వుబ్యాంకు అన్న మాటలు క్రింద వుంటాయి. పూజలు అలలు అలలుగానే వుంటాయి. ఎడమప్రక్కగూడా అశోకస్థంభం అచ్చొత్తబడివుంటుంది. నోటు ముందు భాగం ఎడమవైపు భారతీయ శిల్పపద్ధతిలో చిత్రించబడిన తోరణం లో ఒక కమిటీహాలు ఆకుపచ్చని వర్ణపు పూజల మధ్యవుంటుంది. కుడిప్రక్కన గూడా ఇట్టి తోరణంలో పేలబ్బు ఆవ్వి ఏమీ లేని నోట అశోకస్థంభం వాటర్ మార్క్ వుంటుంది. అంకెలు అక్షరాలు అన్నీ ఆకుపచ్చని రంగులో వుంటాయి. కుడి ప్రక్క మూలలోను, ఎడంప్రక్క మూలలోను పల్లపరంగులో పీరియల్ నెంబరు వుంటుంది. నోటంతా వక్ర రేఖల్లోవున్న అంచుల్లో, ఆకుపచ్చని రంగుమీద ఊదబడిన ఇంద్రధనుస్సు రంగులలో వుంటుంది. నోటు వెనక తట్టు పూజలతో చిత్రించిన తోరణం "పండియా ద్వారం" ఆకుపచ్చని రంగులో వుంటుంది. ఈమధ్య తోరణానికి ఇటు ఒక ప్రేము, అటు ఒక ప్రేము వుంటాయి. కుడి ప్రేము లో 7 భాషలలో ఈ నోటు విలువ వ్రాసి వుంటాయి. ఎడమప్రక్క ప్రేములో తెల్లగావుంటుంది. అశోకస్థంభం వాటర్ మార్క్ అందులోవుంటుంది. పైనే పక్కలో అరబ్బీ అంకెలో నోటు విలువ వేసివుంటుంది. అడుగున ఈ మూల ఆ మూల ఇంగ్లీషు, హిందీలలో అక్షరాలలో నోటు విలువ వుంటుంది. అడుగున మధ్య లో రిజర్వుబ్యాంకు ముద్రవుంటుంది. ఈ శిల్పం అంతా మీద ఇంద్రధనుస్సు రంగులు దట్టిరం చేయబడివుంటాయి.

పదివేలరూపాయల నోటు

పదివేలరూపాయల నోటుపొడుగు, వెడల్పు, మందం, అంతా పైనోట మాదిరిగానే వుంటుంది. వాటర్ మార్క్ అవీ అన్నీ గూడా అట్లాగే వుంటాయి. లోపలి గూడా అట్లాగే వుంటాయి. ముందు భాగంలో ఒక

(2 వ పేజీ చూడుడు)

జపాన్‌కు ప్రకాశం గారి ప్రయాణం

ఏప్రిల్ ఆఖరున వెళ్లే అవకాశం

కర్నూలు, మార్చి 13: ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు వచ్చే నెల ఆఖరులో జపాన్ వెళ్ళగల్గునని అనుకున్నట్లు విశ్వసనీయవర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

జపాన్‌వారు కుటీరపరిశ్రమలకు ఏ పద్ధతులలో అభివృద్ధి చేసినది ప్రకాశం గారు తెలుసుకొని గోదావరి నీరు, ఆక్కడి పద్ధతులనుకూడా తెలుసుకొని గోదావరి నీరు ప్రకాశంపంతులుగారికి పన్నిహితులైనవారు అన్నారు.

జిల్లాబోర్డుఆఫీసుకుకలెక్టర్‌కార్యాలయం మార్పు: మంత్రివిశ్వనాథంగారి ప్రకటన

నూత్న భవనాలు నిర్మించే ఉద్దేశం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, మార్చి 14: "గుంటూరులోని జిల్లాకలెక్టరు కార్యాలయం భవనాలలో ఆంధ్ర హైకోర్టు కార్యాలయం ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించబడినది" అని న్యాయశాఖ మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు ఈ వేళ ఇక్కడ అన్నారు.

మంత్రి విశ్వనాధంగారు నేటి ఉదయం గుంటూరు నుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు.

పత్రికా విలేఖరులతో ఆయన ఇలా చెప్పారు:

"గుంటూరులో జిల్లాకలెక్టరు కార్యాలయం ఇప్పుడు జిల్లాబోర్డు కార్యాలయం ఉంటున్న భవనంలోకి మార్చబడుతుంది. జిల్లాబోర్డు కార్యాలయాన్ని ఎక్కడికి తిరిగి మార్చవలసినదీ తరువాతి నిర్ణయించబడుతుంది. ఇప్పటి గుంటూరు జిల్లాకలెక్టరు కార్యాలయం హైకోర్టుకు చాలక పోయినా అందులో ఒక హైకోర్టును ఏర్పాటుచేస్తాము. దానిచుట్టూ ఉన్న పదిహేను ఎకరాల కాళీస్థలంలో హైకోర్టుకు కావలసిన భవనాలు నిర్మించాలని ప్రభుత్వం అనుకొంటున్నది. ఇదేవిధంగా జిల్లాకలెక్టరు కార్యాలయం ఏర్పాటు చెయ్యడానికి గాను ఇప్పుడు గుంటూరు జిల్లాబోర్డు కార్యాలయం ఉంటున్న భవనాలను కూడా అభివృద్ధి చేయవలసివున్నది."

ఆర్థికమంత్రి విశ్వనాథంగారు గుంటూరులో ఉండగా మద్రాసు నుంచి గుంటూరుకెళ్ళి ఆంధ్ర హైకోర్టు ఉద్యోగులు న్యాయవాదుల నివాసగృహాల సమస్యను పరిశీలించినట్లు తెలుస్తున్నది.

గుంటూరులోని గృహనిర్మాణ సహకార సంఘానికి చెందిన యాభై ఇండ్లను అద్దెకు తీసుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది.

గృహనిర్మాణ సహకార సంఘాలకు గ్రాంటులు ఇచ్చే విషయానికి సంబంధించిన నిబంధనలను సడలించేవిషయంకూడా ప్రభుత్వం పరిశీలించుతున్నట్లు తెలుస్తున్నది. మరికొన్ని గృహనిర్మాణ సహకార సంఘాలను ఏర్పాటు చేయిస్తానని అనుకుంటున్నారు. ప్రస్తుతం గుంటూరులో ఒక గృహనిర్మాణ సంఘం వారు రెండు వందల యాభై ఇండ్లు నిర్మించాలని సంకల్పించారు.

భూ వసతి

విషయ సేకరణకు కాంగ్రెస్ ఆదేశం

కర్నూలు, మార్చి 13: భూమి సమస్యల సమగ్ర స్వభావం వివరంగా తెలుసుకొనడానికి వీలుగా రాష్ట్రాలలో ఎవరికి ఎంత భూమి ఉన్నదనే విషయానికి సంబంధించిన లెక్కలు వివరంగా తయారుచేయించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం కోరింది.

భూమి సమస్యల పరిష్కారానికి రిగిన శాసనాన్ని తయారుచేయించడానికి ఈపరిశీలనలు రాష్ట్ర ప్రభుత్వాలకు పనోయపడగలవు.

వివరాలను సేకరించి ఆయా భూములను రికార్డులవారీగా విభజించడానికి గాను ప్రత్యేకోద్యోగులను నియమించవలసి ఉన్నదని రెవిన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు ఈ వేళ పత్రికా విలేఖరులతో అన్నారు ఈవిధమైన పరిశీలనలు రాష్ట్ర ప్రభుత్వాలు భూమి సమస్యలను పరిష్కరించడానికి చాలా సహాయపడగలవని భావిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి వంతివరకు మద్రాసు ప్రభుత్వం వారులోగడ నియమించిన సంఘాలు ఎవరి అధీనంలో ఎంతెంత భూమి ఉన్నదీనీ ఎంతభూమి పాడుబడి రాకుండా ఉన్నదనే విషయానికి సంబంధించిన వివరాలు ఇవ్వడం జరగనున్న పరిశీలనలవల్ల సేకరపు లెక్కలు తయారు కాగలవు.

పురపాలక సంఘాల బాధ్యత

ప్రజాస్వామ్య నిర్వహణంలో సహాయపడాలని ఆంధ్ర మున్సిపల్ అధ్యక్షుల సభలో స్థానిక శాఖామంత్రి తిమ్మారెడ్డి ప్రభృతుల ఉద్బోధ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, మార్చి 14: "పురపాలకసంఘాలకు ఎన్నికయ్యే ప్రజాప్రతినిధులకూ, పరిపాలనా నిర్వాహకులకూ సంఘర్షణ తొలగించి ప్రజలకూ, ప్రజాస్వామిక పరిపాలనకూ నిజంగా పురపాలక సంఘాలు వినియోగపడే దృష్టితో పురపాలక సంఘాల చట్టాన్ని సవరించాలి," అని స్థానిక పరిపాలనాశాఖమంత్రి పి. తిమ్మారెడ్డిగారు ఈ వేళ పుదయం స్థానికపురపాలక సంఘోన్నతి పాఠశాలలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల సమావేశానికి అధ్యక్షత వహించుతూ అన్నారు.

విజయవాడ పురపాలక సంఘం అధ్యక్షులు డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావుగారు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి చిత్తూరు పురపాలక సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రత్నిబాయమ్మగారితో సహా ఇరవైమంది వివిధ పురపాలక సంఘాల అధ్యక్షులు, మాజీ పురపాలక సంఘాధ్యక్షులూ తిదితరులూ హాజరయినారు.

ఆర్థిక న్యాయశాఖల మంత్రి టి. విశ్వనాథంగారు ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన పురపాలక సంఘాలను ఎదుర్కొంటున్న సమస్యలను గురించి, వాటి పరిష్కారానికి అనువైన దారులను గురించి వివిధ పురపాలక సంఘాల అధ్యక్షుల యొక్క అభిప్రాయాలను సమన్వయం చేసి తగు చర్యలు తీసుకునే నిమిత్తం ప్రభుత్వానికి ఆ అభిప్రాయాలను తెలియచెయ్యడానికి, ఆంధ్రరాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలిని ఏర్పాటుచెయ్యడానికి ఈ సమావేశం యేర్పాటుచేసబడింది. మద్రాసురాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలికి బదులు ఇప్పుడు ఏర్పాటు చేయబడే ఆంధ్రరాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి ఆంధ్రలో వ్యవహరించుతుంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడడంవల్ల ఆంధ్రలోని పురపాలక సంఘాల అధ్యక్షులకు ఇటువంటి మండలి ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిన అవసర మేర్పడింది.

ప్రారంభోపన్యాసం కర్నూలు పురపాలక సంఘం అధ్యక్షులు, ఆహ్వాన సంఘాధ్యక్షులు అయిన ఎస్. నరసింహారెడ్డిగారు [illegible] పురపాలక సంఘాధ్యక్షులు ఈ సమావేశానికి ఆహ్వానించడం, సమావేశాలు అధ్యక్షత వహించడం, సమావేశంలో జరిగిన విషయాలను మినిట్సు పుస్తకంలో వ్రాయడం తప్పనిసరి అని పురపాలక సంఘాధ్యక్షులకు వేరే అధికారాలేమీ లేవు. బయటవేమో ప్రజలవిమర్శలకు గురికావాలి. అన్నివిషయాలలోనూ పురపాలక సంఘాల కమీషనర్లు సైర్మన్లను సంప్రదించి అవసరాలు కలిపించడానికి వీలుగా ఇప్పుడు అమలులోవున్న ప్రభుత్వ ఉత్తరువులను సవరించమని కూడా మండలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కొని, అవిషయం గురించి ప్రభుత్వం ఏమీ చర్యతీసుకోలేదు. మద్రాసు రాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి ఏర్పడిన తరువాత మండలి సమావేశాలలో పాల్గొనడానికి గాను మద్రాసు రావడానికి పురపాలక సంఘాధ్యక్షుల ఖర్చులను ప్రభుత్వం మంజూరు చేసింది. మండలి ఏర్పడినతరువాత జరిగిన మొదటి సమావేశంలో ఇప్పటున్న పద్ధతులలో పురపాలక సంఘాల కమీషనర్ల పదవులను రద్దుచేయమని ప్రభుత్వాన్ని కోరుతూ మండలి తీర్మానం చేసింది. పురపాలక సంఘాల చట్టం సవరణకు తగు సూచనలు చెయ్యడానికిగాను ఒక సంఘం కూడా నియమించబడినది.

"చట్టంలోని వివిధ నిబంధనలకు కొన్ని సవరణలు సూచిస్తూ ఆసంఘం ఒక ముసాయిదా బిల్లును తయారు చేసింది. కొని, ఈవిషయంలోకూడా ప్రభుత్వం చర్య ఏమీ తీసుకోలేదు.

"అతరువాత మద్రాసు రాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి సూచన ననుసరించి శ్రీరామస్వామి రెడ్డియార్ గారి అధ్యక్షతన శ్రీ రత్నిబాయమ్మ ముదలియార్ అధ్యక్షతన ఒక సంఘం నియమించ బడింది.

"ఆ సంఘం వారొక ప్రశ్నావళిని జారీచేశారు. అది అతిగోప్యమైన విషయంగా పరిగణించబడింది. ఇంతవరకు అది బయటికి రాలేదు. నియమింపబడిన తరువాత ఆరునెలల్లోగా ఆ సంఘం కూడా ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేస్తూ ఒకనివేదిక సమర్పించింది.

"పరిపాలనా నిర్వహణకు సంబంధించిన ప్రధానాధికారులన్నీ రాష్ట్రపురపాలక సంఘాధ్యక్షుల మండలికి ఉండాలన్నది వారు చేసిన సిఫార్సులలో కల్లా ముఖ్యమైనది.

"ప్రభుత్వ రెవిన్యూ శాఖలోని ఉద్యోగులవంటి రెవిన్యూఉద్యోగులను పురపాలక సంఘాలలోకూడ ఏర్పాటు చెయ్యాలనీ, పరిపాలనను నిర్వహించే ప్రధానాధికారి పురపాలకసంఘోద్యోగులను గురించి రహస్య నివేదికలను పంపించే అవకాశం ఉండాలనీ కూడా ఆ సంఘం సిఫార్సు చేసింది. ప్రజాసౌకర్యచట్టాన్ని తగువిధంగా సవరించాలన్నది ఆ సంఘం చేసిన మరొక

(2 వ పేజీ చూడుడు)

మద్యనిషేధ లక్ష్యానికి భిన్నంగాలేని సిఫార్సులు

ఆమోదించడానికి తాము సంసిద్ధమేనని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి ప్రకటన

కర్నూలు, మార్చి 13: మద్యనిషేధం గురించి రామమూర్తి కమిటీవారి సిఫార్సులలో మద్యనిషేధయోక్క ముఖ్య లక్ష్యాలకు విభిన్నంగా వుండని వాటిని ఆమోదించడానికి తాను సిద్ధమేనని ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డిగారు ఈ వేళ యిక్కడ పునరుద్ఘాటించారు.

బడ్జెట్‌లోని ఎక్సైజు డిమాండు తిదిరిగి డిమాండు కాపన పథిలో అయిదూ-పది వోట్ల మెజారిటీతో ప్రభుత్వానికి విజయం కలుగుతుందని తాను విశ్వసిస్తున్నారు. ఈ సందర్భంలో సంజీవరెడ్డిగారు పత్రికావిలేఖరులతో యిలా చెప్పారు.

"మద్యనిషేధాన్ని రద్దుచెయ్యాలని రామమూర్తి కమిటీవారు తమ నివేదికలో ఎక్కడా సూచించలేదు. అంతే ఇకముందుకూడా మద్యనిషేధం అమలులో ఉండాలన్న కాంగ్రెసుపార్టీ వైఖరి ఆ మేరకు పరిణామదేనని స్పష్టమవుతున్నది. భాగ్యవంతులు మాత్రమే విదేశీపానీయాలు కొనగలరు. కనుక విదేశీపానీయాలు కొనడానికి కొలవేసిన అనుమతులు ఇచ్చే విషయంలో నిబంధనలను పడలించే విషయంలో వాటమీ అభ్యంతరం లేదు. రామమూర్తి కమిటీవారి నివేదికలలో నిబంధనలన్నివి. కనుక ఆ సిఫార్సులను ప్రభుత్వం పరిశీలించడానికి కొంత వ్యవధి పడుతుంది."

బడ్జెట్‌లో ఎక్సైజ్ పద్దుకు 80 లక్షల రూపాయలు కేటాయించబడిన డిమాండును ప్రతిఘటించాలని ప్రతిపక్షంవారు నిర్ణయించుకున్న విషయం ఉపముఖ్యమంత్రికి తెలియచెయ్యగా వ్యక్తిగతంగా ఇకముందు కూడా అమలులో వున్నా లేకపోయినా ఆ పద్దుకు ఆడబ్బు అవసరమేనని ఉపముఖ్యమంత్రి అన్నారు మద్యనిషేధాన్ని రద్దుచేసినా, రామమూర్తి కమిటీవారి సిఫార్సులు అమలు జరపడానికయినా ఉద్యోగులు కావలసివుంటారు. కనుక ఆ డిమాండును వ్యతిరేకించవలసిన అర్థంలేదని సంజీవరెడ్డిగారు వివరించారు. వచ్చేయేప్రిల్ నెల ప్రారంభంలో కాంగ్రెసుపార్టీ కార్యవర్గం మద్యనిషేధ సమస్యను పరిశీలించుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు పండితజవహర్ లాల్ నెహ్రూ తనకు వ్రాశారనికూడా సంజీవరెడ్డిగారు అన్నారు.

మార్చి 16 సెలవు: ప్రభుత్వ ప్రకటన

కర్నూలు, మార్చి 13: ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి గాను అమరణ ప్రాయోపవేశం జరిగించిన పొట్టి శ్రీరాములుగారి జన్మదినమైన మార్చి 16 ను రాష్ట్ర మందంతట సెలవుగా ఆంధ్రప్రభుత్వం ప్రకటించింది. పొట్టి శ్రీరాములుగారు పరమపదం చేరిన దినంబరు 16 కు బదులు మార్చి 16 న సెలవుగా ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది.

భారత సింహళాలమధ్యవున్న పాక్ జలసంధిని ఈదేప్రయత్నం

కొలంబో, మార్చి 14: సింహళం, భారతదేశానికు మధ్య ఉన్న పాక్ జలసంధిని ఈదాలని మొదటి పారిగా ప్రయత్నం జరుగుతోన్నది సింహళంలోని కంకేసన్ దుర్గానుంచి ఇండియా రక్షణకోసం ఉన్న కాలిమీర్ పాయింటు కు-30 మైళ్లు-ఈదాలని సింహళ జీవియుడు ఈదుతున్నాడు. నవరత్నస్వామి ప్రయత్నిస్తున్నాడు. నవరత్నస్వామి వయస్సు 44 సం॥ ఎగ్రికల్చరల్ ఇన్‌స్పెక్టరుగా పని చేస్తున్నాడు.

వస్త్ర మంగళవారం పాయింత్రం కంకేసన్ దుర్గలో స్వల్ప ఫలహారం చేసి, అతడు సముద్రంలోకి దుకుతడు 4 గం. లు విశ్రాంతిలేకుండా ఈదుతాడు. 80 మైళ్ల సముద్రజలాలను దాటి, కాలిమీర్ పాయింట్‌ను చేరుకోవాలని ఉద్దేశిస్తున్నాడు.

ఆయన పక్కనే పడవలో ఒక వైద్యుడు, స్నేహితులు, బంధువులు ఉన్నారు. ప్రదక్షిణమైన ఆహారాన్ని పడవలో బాట్లు గొట్టంతో అందిస్తే, నీళ్లలో ఈదుతూనే దానిని పుచ్చుకుంటాడు. సింహళ ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి వి. వల్లయ్యగారు కంకేసన్ దుర్గానికి ఈయనకు వీడ్కోలు ఇస్తారు.

నవరత్నస్వామి ఈ 80 మైళ్ల దూరాన్ని ఈదగలిగితే, మారుపు ఈతలో ప్రపంచరికార్డును స్థాపిస్తాడు. ప్రస్తుతం రికార్డు ఇంగ్లండ్ నుంచి ఫ్రాన్సుకు 22 మైళ్లు ఇంగ్లీషు ఛానెల్‌లో ఈదటమే.

అఖిలభారత సాహిత్య అకాడమి

నూతన కార్యవర్గంలో పింగళి లక్ష్మీకాంతంగారికి స్థానం

న్యూఢిల్లీ, మార్చి 13: ఇప్పటి రెండు రోజులుగ జరుగుతున్న అకాడమి సర్వసభ్య సమావేశంవారు నేడు 12 మంది సభ్యులతో ఒక కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ అకాడమికి అధ్యక్షులుగా పండితజవహర్‌లాల్ నెహ్రూ, ఉపాధ్యక్షులుగా డా॥ రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడారు. 12 మంది కార్యనిర్వాహకులలోను శ్రీ పింగళి లక్ష్మీకాంతం గూడా ఒకరు.

ఈ కార్యవర్గంలో ఇతర సభ్యులు: (1) మౌలానా అబుల్ కలాం ఆజాద్ (2) పర్తార్ పణిక్కర్, (3) అనందశంకర్ కె, (4) కైఫీ పంత్ కుమార్ కైఫ్ (5) ఉదయశంకర్ జోషీ (6) డా॥ రాజేంద్రప్రసాద్ ద్వివేది (7) ప్రొఫెసర్ పి. వి. కాణే (8) శ్రీ సమ్మక్కల్ రామలింగంపిళ్లై (9) మామావరేర్కర్ (10) శ్రీమతి మహాదేవివర్మ (11) ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ (12) శ్రీ బనారసీదాసు దుతుర్వేదీ.

శ్రీ ఎం. ఎ. భిట్నగర్ ఈ అకాడమీ కోశాధికారిగా ఎన్నిక అయినారు.

725 కోత తీర్మానాలు

కర్నూలు, మార్చి 13: బడ్జెట్‌లోని వివిధ డిమాండ్లిపుడూ, శాసనసభలోని వివిధ పార్టీలవారూ మొత్తం 725 కోత తీర్మానాలకు నోటీసులు ఇచ్చారు.

ఫర్షియా మాజీ విదేశాంగమంత్రి హుస్సేన్ ఫతేమీ అరెస్టు; కత్తిపోట్లు

టెహ్రాన్‌లో తిరిగి సైనికశాసనం

టెహ్రాన్, మార్చి 13: జహేదీ సైనికులు మొహమ్మదీక్ అనుచరుడు, పూర్వం విదేశాంగ మంత్రి అయిన హుస్సేన్ ఫతేమీని, టెహ్రాన్‌కు 7 మైళ్ల దూరంలో షెర్మాన్ అనేచోట ఒక ఇంట్లో దాక్కున్నాడని పట్టుకొని, రాజధానికి చేరుస్తూ వుండగా, ఆవేశపరులయిన రాజభక్తులు ఆయన్ను కత్తితో చెన్నులో పొడిచారు. జహేదీ సైన్యం అధికారులు ఆయన్ను అనుపత్రిలో చేర్చారు.

ఈ సంఘటన జరిగిన అనంతరం ప్రభుత్వం తిరిగి టెహ్రాన్‌లో సైనికశాసనాన్ని అమలు జరిపింది. రాత్రి ఎనిమిదిగంటల నేపు విసుకు విరామం లేకుండా కాపలా వేసి, ఈ సైనికోద్యోగుకు డా॥ ఫతేమీని నిద్రపోతూ వుండగా పట్టుకున్నారు.

డా॥ ఫతేమీ ఉ షెర్మాన్ ప్రాంతంలో వున్న ఎల్‌బర్జ్ పర్వతాల్లో ఒక ఇంట్లో ఇంతికాలం తలదాచుకున్నారు. దీన్ని వేడు ఈ సైనికులు చుట్టుముట్టి, ఆయన్ను పట్టుకున్నారు.

ఈయన మీద జహేదీ ప్రభుత్వం రాజద్రోహం, దేశద్రోహం, మోసం చేయడం మొదలైన నేరాలను ఆరోపించి వుంది. ఈయనకు మరణశిక్షను విధించాలని మిలటరీ ప్రాసిక్యూటరు అడ్జాడే కోరివున్నాడు. ఈయన్ను త్వరలో కోర్టు మార్షల్ చేసి విచారిస్తారు.

డా॥ ఫతేమీని పట్టుకున్నవారికి లక్ష రాయల్ వారాలు బహుమానం ఇస్తామని జహేదీప్రభుత్వం ప్రకటించి వుంది. నేడు ఈయన్ను పట్టుకోడానికి జరిపిన దాడిని నడిపిన మేజర్ మొలాలీని ప్రభుత్వం వెంటనే లెఫ్టినెంటు కర్నల్‌ను చేశారు. ఈ మేజర్ మొలాలి మూడు నెలలుగా ఈ ఫతేమీ దాక్కున్నచోటును తెలుసుకోడానికి జాగ్రత్తలు తీసుకున్నాడు.

పడ్డాడు.

డా॥ ఫతేమీ అరెస్టుఅయినట్లు తెలిసి, ఆయన అన్నకొడుకు సయ్యద్ ఫతేమీ గూడా అధికారులకు లొంగిపోయాడు.

పోలీసులు ఫతేమీకి ఆశ్రయం ఇచ్చిన ఇంటికాముదును గూడా అరెస్టు చేశారు.

ప్రపంచ శాంతికి భారతదేశకృషి

రష్యా ప్రధాని మాలెంకోవ్ ప్రశంస

మాస్కో, మార్చి 12: గొప్పజాతి అయిన భారతదేశం శాంతికి గొప్పదోహదం చేసిందని సోవియట్ ప్రధాని మాలెంకోవ్ నేడిక్కడ ఒక ఎన్నికల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రశంసించారు ఆసియాలో దురాక్రమణ శక్తులను అరికట్టటంలో భారతనాయకులు కనపరుస్తున్న అప్రమత్తతను తాము హర్షిస్తున్నామని ఆయన వెల్లడించారు

ఆసియా దేశాలు విదేశీపాలనకులోనున్నంతవరకు భారతప్రధాని ఉద్ఘాటించారు. ఇది ఎంతో యథార్థాన్ని నిరూపిస్తున్నది. ప్రస్తుతం నడుస్తున్నది ఇరవయ్యో శతాబ్దపు రెండవ భాగమే కాని 19 వ శతాబ్దం కాదు. ఆసియా ప్రజలు స్వాతంత్ర్యం వైపుకు పురోగమిస్తున్నారు. తిరిగి మరొక దేశం కాలాన్ని వెనక్కి మళ్లించ ప్రయత్నిస్తుంటేమాత్రం ఊరుకునేందుకు కాదు. ఆసియాప్రజలు తమ ఖండాన్ని యుద్ధరంగంనుంచి శాంతి స్థావరంగా మార్చటానికి కృషి చేస్తున్నారు. ఇందులో చైనా రిపబ్లిక్ వారికి దారి తీస్తున్నది. అని ఆయన వివరించారు.

మాలటోవ్‌తో భారతరాయబారి సమావేశం

మాస్కో, మార్చి 13: మాస్కోలో భారతరాయబారి కె. పి. ఎస్. మీనన్ నేడు సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవ్‌ను కలుసుకుని అరగంటసేపు సంభాషించారు.

బర్మా - షెల్

లోబరో కాలేజీ ఆఫ్ టెక్నాలజీ

స్కాలర్ షిప్పులు

1954

ప్రకటన

మెకానికల్ ఇంజనీరింగు తమ వృత్తిగా చేసికొనగోరు విద్యార్థులనుండి 1954 సం॥లు బర్మా-షెల్ లోబరో కాలేజి ఆఫ్ టెక్నాలజీ స్కాలర్ షిప్పులు రెంటికి దరఖాస్తులు గోరబడుచున్నవి.

1. ఉద్దేశ్యము

మెకానికల్ ఇంజనీరింగులో హెచ్చు విద్యా యోగ్యతలు కలిగించుట, విద్య పూర్తిచేసిన స్వదేశీయులకు తిరిగి వచ్చిన విద్యార్థి ఉద్యోగరీత్యాగాని, అధికారరీత్యాగాని తన నైపుణ్యమును ప్రకటించుటకు, మరియు కొలంబో పథకము ప్రకారము భారతదేశాభివృద్ధి, జాతీయ ఆర్థికాభివృద్ధికి అనుగుణముగా సహాయపడుటకు.

2. సాధారణ నియమములు

(ఎ) ప్రతియేటా బర్మాషెల్ వారి స్కాలర్ షిప్పులు రెండు [illegible] ఈ రెండు ఇంగ్లాండులోని లెస్టర్ మైరు [illegible] లోబరో కాలేజి ఆఫ్ టెక్నాలజీలో చదువుటకు ఈ స్కాలర్ షిప్పుల సాధారణ కాలపరిమితి [illegible] సంవత్సరములు. స్కాలర్ షిప్పులు పొందినవారు [illegible] కాలేజి అధికారులు నిర్ణయించు [illegible] పరీక్షలన్నీ చదువవలెను.

(బి) [illegible] స్కాలర్ షిప్పులు ఒక్కొక్క [illegible] రూపాయలు 450 పౌనులు.

(సి) [illegible] అందులోకి సాధారణముగా కాలేజి [illegible] తీసుకొనును. అవగా ప్రతి సెప్టంబరు [illegible]

(డి) ప్రయాణములోను ప్రయాణమునకు ముందు [illegible] కు, ఇండియానుండి ఇంగ్లండుకు [illegible] ప్రయాణమునకు అగు ఖర్చులు [illegible] కొరకు.

(ఎ) 1954 సెప్టంబరు 1 వ తేదీకి అభ్యర్థులు 19 సం॥లు దాటి 25 సం॥లు దాటని వయస్సు గలవారుగా నుండవలెను.

(బి) అభ్యర్థులు అవివాహితులుగా నుండవలెను. స్కాలర్ షిప్ పొందుటకు అర్హత సంపాదించిన తరువాత వివాహ మాడినను స్కాలర్ షిప్ పదులుకొనవలసియుండును.

(సి) అభ్యర్థులు భారత పౌరులుగా నుండవలెను. నేపాల్ లేక సిక్కిం పౌరులుగాని ఇండియాలోని పోర్చుగీస్ లేక ఫ్రెంచి స్థావరములలోని ప్రజలు కూడా ఇందుకు కొన్ని నిబంధనల క్రింద అర్హులు అగుదురు.

(డి) అభ్యర్థులు రికగ్నైజ్ డ్ డిప్లొమా లేక డిగ్రీ పొందుటకు తీసికొనుట మెకానికల్ ఇంజనీరింగు పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను. దరఖాస్తు ఫారము వెంట అట్టి అప్రూవుడ్ పరీక్షల పట్టీ కూడా, అడిగినచో, పంపబడును.

4. దరఖాస్తు చేయు విధానము

తగిన అర్హతలు గలవారుగా నుంటూ యీ స్కాలర్ షిప్పులకు దరఖాస్తు చేయ గోరువారు దరఖాస్తు చేయు విధానము జాగ్రత్తగా గమనింపవలెను.

(ఎ) మెకానికల్ ఇంజనీరింగు డిప్లొమా లేక డిగ్రీ యిచ్చు ఇన్ స్టిట్యూషనులో యింకను విద్యార్థిగా నుంటూ స్కాలర్ షిప్పుకు దరఖాస్తు చేయుటకై పైని తెలిపిన 8 (డి) కండిషనును భర్తీచేయ గోరువారు ఆయా కాలేజి అధికారులు లేక యూనివర్సిటీ అధికారుల వద్దనుండి తగిన దరఖాస్తు ఫారము పొందవలెను.

(బి) అవసరమైన యోగ్యతలు కలిగి, విద్యా సంస్థలలో లేకుండు వారు, తగిన దరఖాస్తు ఫారమునకై, శిక్షణ సెలెక్షన్ కమిటీ, బర్మా-షెల్ స్కాలర్ షిప్పు (లోబరో కాలేజి ఆఫ్ టెక్నాలజీ) C/o బర్మా-షెల్ ఆయిల్ స్టోరేజి & డిస్ట్రిబ్యూటింగు కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, పి. ఓ. బాక్సు నెం. 688, బొంబాయి, కి వ్రాసి పొందవలెను.

ప్రత్యేక గమనిక

ఒకటికంటె అధికముగా దరఖాస్తులు పంపువారు యిందుకు అనర్హులుగా నిర్ణయింపబడుదురు.

ఆఖరు తేది

నిర్ణయించిన ఫారములో దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేది 1954 జూన్ 1 తేది.

బర్మా - షెల్

భారత జీవితములోను & అందులో భాగముగాను

ఎమ్మిగనూరు చేనేత కేంద్రానికి ప్రత్యేక గ్రంటు

సప్తాహోత్సవ సమాప్తి సభలో సోమప్పగారి అభ్యర్థన: పరిశ్రమల మంత్రి హామీ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఎమ్మిగనూరు, మార్చి 18: "చేనేత పారిశ్రామికుల అభ్యుదయానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నది. అయితే ప్రజలు సమధికోత్సాహంతో ఈ కృషితో సహకరించి, చేనేత పారిశ్రామికులు ఈ కృషిని చైతన్యవంతంగా వినియోగించుకున్నప్పుడే ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తుంది." అని పెదపాయంత్రింఇక్కడ చేనేత పారిశ్రామికుల కొలనీలో 'చేనేత సప్తాహోత్సవాల' సందర్భంలో పరిశ్రమలమంత్రి పట్టాభిరామారావుగారు ఉద్బోధించారు.

చేనేత సప్తాహాల సందర్భంలో రకరకాల చేనేతవస్త్రాలతో అలంకరించబడిన ప్రత్యేక పందిరిలో ఎమ్మిగనూరులోని స్త్రీ పురుషులు పాల్గొన్నారు.

మంత్రి పట్టాభిరామారావుగారు రాగానే సహకార సంఘ మహిళా డైరెక్టర్ సౌభారి రామక్కగారు పుష్పమాలను వేశారు. సంఘ అధ్యక్షుడు మాచాని సోమప్పగారు మంత్రికి డైరెక్టర్లనందరినీ పరిచయం చేశారు. ఆంధ్ర సహకార స్పిన్నింగ్ మిల్సు జెనరల్ మేనేజరు జోనెస్ రెడ్డి, ఆడోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు హుస్సేన్, జిల్లా మధ్యవర్తిత్వ అధికారి రంగారెడ్డి, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఓబులరెడ్డిగార్లు ఉత్సవాలలో పాల్గొన్నారు.

ప్రార్థనానంతరం రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, భారతప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ, గోవిందవల్లభపంత్, మద్రాసు పరిశ్రమల మంత్రి డాక్టర్ యు. కృష్ణారావు, ఎం. భక్తవత్సలంగార్లు పంపిన సందేశాలను రామచంద్రప్పగారు చదివారు.

సోమప్పగారి స్వాగతం

శ్రీ మాచాని సోమప్పగారు తమ స్వాగతోపన్యాసంలో నేత సహకార సంఘాల చరిత్రను వివరిస్తూ 170 రూపాయల పెట్టుబడితో 21 మంది సభ్యులతో సంఘం ప్రారంభమయి యీ రోజుకు 94,000 ల పెట్టుబడితో 1725 మంది సభ్యులను కలిగివుందనీ, 9½ లక్షల రూపాయల రిజర్వునిధి నిర్వహిందనీ అన్నారు. కొలనీలో ఎన్నో చేతిపనివారల కుటుంబాలు కాపరం చేస్తున్నవనీ, 81 గృహాలు నిర్మించడం జరిగిందనీ, మరో 21 గృహాలు పైకప్పు కొరతగా తియారయాయనీ, రంగుల ఫాక్టరీ, అద్దకాల ఫాక్టరీ, ప్రయోగ చేత ఫాక్టరి నిర్మించబడ్డాయనీ వివరించారు.

కొలనీకి నీటిసరఫరాస్కీము వున్నదనీ, అనారోగ్య స్థితిలోనూ, స్త్రీపనివారలు పురిటిరోజులలోనూ ఇవ్వటానికి నిధివున్నదనీ, గర్భిణీస్త్రీలకు 20 రూపాయలు ఇస్తారనీ, ఈనిధిలోంచే పనివారల పిల్లలకు స్కూల్ ఫైనల్ వరకూ జీతాలు చెల్లించబడుతోందనీ, పిల్లల ఆటస్థలం, పార్కు ఉన్నాయనీ కొలనీ అభివృద్ధివిషయంలో వచ్చిన లావాదేవీలలో సహకార సంఘం దాదాపు ఒకలక్ష 22 వేల రూపాయలు అదనంగా చెల్లించాలని నిర్ణయం జరిగిందనీ, ఆమొత్తాన్ని ప్రభుత్వం గ్రాంటుగా ఇమ్మనీ సోమప్పగారు విజ్ఞప్తిచేశారు.

పరిశ్రమల మంత్రి ప్రసంగం

పరిశ్రమల మంత్రి ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు ఇలా ప్రసంగించారు:

"ఇంతనుండి చేనేత పనివారలకు జీవనోపాధిని కలిగిస్తున్న ఈ కొలనీ ఎవరికైనా కన్నులపండువుగా, చూడముచ్చటగా ఉంటుంది. ఇకనుంచి మాచాని సోమప్పను, ఎమ్మిగనూరు సోమప్ప అని పిలవద్దాం. భారతీయ పరిశ్రమలు ఎమ్మిగనూరు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ప్రాచీన కాలంనుంచి చేనేత వస్త్రాలకు ఇండియా పేరుపొందింది. ఆంధ్రలో నూడులుతయారుకు పైచిలుకు మగ్గాలు ఉన్నాయి. పరిశ్రమ ప్రాణాధారంగా తయారు చేయబడింది. దీనిని పునర్నిర్మింపజేసి, మనఆర్థిక పారిశ్రామిక రంగంలో గట్టి పునాదులను వేయాలి. మనదేశంలో వ్యవసాయం తర్వాత, ఇది రెండవస్థానాన్ని ఆక్రమిస్తుంది.

"చేనేత పరిశ్రమకు చీరెలు, దోవతులు చేతిని ప్రత్యేకించాలని కేంద్రప్రభుత్వాన్ని తాలిపారిగా రాజాజీ అభ్యర్థించారు. కేంద్రప్రభుత్వం పాతిఅత్తిగారులాగా, తన కోడల్ని ప్రేమిస్తున్నా, తన అభీష్టం, అభిరుచి కొనసాగాలని పట్టుబడుతుంది. కోడలు కొన్ని నాణ్యతైన పనిని పదార్థాలు చేస్తుందనుకోండి. అత్తగారు గారెలు, అరిశెలు చెయ్యాలంటుంది. అని చెయ్యవలసిందే. అయితే, అత్తగారైన కేంద్రప్రభుత్వాన్ని తమ దృక్పథం వైపు కొంతి పరికైనా మరల్చటంలో రాజాజీ కృతి కృత్యులయారు. దాని ఫలితంగానే రంగు చీరెలు, కొన్ని దోవతులు, చేనేతకు ప్రత్యేకించటం జరిగింది. ఈ పదుపాయానికి తోడుగా, మిల్లు బట్టమీద 'సెస్సు'ను కేంద్రం విధించింది. ఆ రాబడి చేనేత పరిశ్రమాభివృద్ధికి వినియోగించబడుతోంది."

"రాజాజీ లాగానే మన ముఖ్యమంత్రి ప్రకాశంగారు కూడా చేనేత పరిశ్రమకు పదుపాయాలు కలిగించాలని పట్టుబట్టారు. ఆంధ్ర రాష్ట్రానికి 'సెస్సు' నిధినుంచి 37 లక్షలు కేటాయించబడింది. ఈ మొత్తాన్ని ఎలా సద్వినియోగం చేయాలన్న విషయంలో కృషి చేస్తున్నాం. 'చేనేత పెద్ద' భారినుంచి తప్పించటానికి జీవనోపాధిని కలుగ జేయటానికి సహకార పద్ధతిని ప్రోత్సహిస్తున్నాము. ఆంధ్ర నేత పనివారల ఉమ్మడి సాతియి సంఘంతో కలిసి ఆంధ్ర నూలు మిల్లుకు సహాయం చేసి, ప్రోత్సహిస్తున్నాము. ఇండియా అంతా గాలించినా ఇటువంటి మిలు కనిపించదు. రాష్ట్ర చేనేత సహకారసంఘ విస్తరణకు సహాయాన్నిస్తున్నాం. ప్రభుత్వం ఎంతో చేస్తున్నా, ప్రజలు సమధికోత్సాహంతో సహకరించండే, చైతన్యవంతంగా చేనేత పారిశ్రామికులు సహాయాన్ని వినియోగించుకోండి, ప్రయత్నాలు ఫలించటం దుర్లభం. చేనేత వస్త్రాలు మీద అమ్మకాలపన్ను రద్దుచేశాం. దీనితో అధికారులబాధ, అక్కౌంట్లు తియారు చేయవలసిన శ్రమ తప్పుతుంది. బృత్తిపన్ను, ఆస్తిపన్ను, ఇంటిపన్నులకూడా లేకుండా చేశాం. చేనేత, లేదా ఖాదీ వస్త్రాలనే ప్రభుత్వ అవసరాలకు పడాలని నిర్ణయించాము."

"ఇది బీదప్రభుత్వమని మీ కందరకూ తెలుసుననుకుంటాను. ఎదైనా మంచి చెయ్యాలనుకుంటే, పన్నుల ద్వారా ప్రజలనుంచి సొమ్ము రాబట్టాలి. అంటే, మీరు మీ శ్రేయానికి చెల్లిస్తున్నారన్నమాట. ప్రస్తుత పరిస్థితిని నిర్మాణాత్మకంగా తీసుకు వెళ్లటంలో, కొంతవరకు మీరు సహాయపడగలుగుతారు. ప్రభుత్వ లోపాలను వెతికి బయటపెడుతుండు, మీ విధిని నిర్వర్తించటంలో ఎంతవరకు కృతికృత్యులైంది తెలుసుకోవాలని కోరుతున్నాను. మీరు బాగానే చేశారు. మీ సంక్షేమ భావం మాడ ముచ్చటగా ఉంది. మీ హ్యాండ్లూమ్, స్టోర్ చూడటానికి సంతోషంగా ఉంది. మీ సహన సంపత్తి ఆదర్శప్రాయంగా ఉంది. మీ నైపుణ్యం, ఉత్సాహం ప్రశంసనీయంగా ఉన్నాయి. ఇటువంటి సహకారకాలనీని స్థాపించి పదుపుకొంటున్న సోమప్పను, మిమ్మల్ని అభినందిస్తున్నాను."

సోమప్పగారుని చేశనస్థలాన్ని కొనటానికి ఇమ్మన్న 1 లక్ష 22 వేలరూపాయల గ్రాంటు విషయం పరిశీలిస్తామన్నారు.

మాచాని సోమప్పగారు ముగిస్తూ దేశంలోని మహిళలు చేనేతబట్టలను కట్టుకోవటంవల్లనే ఈ పరిశ్రమ సజీవంగా ఉన్నదనీ, చేనేత పారిశ్రామికులకు జీవనోపాధి కలుగుతోందనీ, ఆదరణ మూలంగానే కనీసం కొంతమందైనా గంజైనా త్రాగగలుగుతున్నారనీ, జేశంలోని విద్యార్థులు, ధనికులు ప్రతిఒక్కరు నాణ్యగజాలు గుడ్డ కొనగలిగితే ఒకరోజు ఒక చేనేత పారిశ్రామికుని కుటుంబం బ్రతుకుతుందనీ, ఆమాత్రం సుకవాళ్ళు చేయాలనీ సోమప్పగారు విజ్ఞప్తిచేశారు.

స్వామీ సీతారాం ప్రమాద పరిస్థితి

తెనాలి, మార్చి 13: స్వామీ సీతారాం స్థితి నానాటికి క్షీణిస్తున్నది. అప్పుడప్పుడు స్పృహ తప్పుతోంది. రక్తపు పోటు చాలాతక్కువగావుంది. జ్వరం కూడా తగులుతోంది. రాత్రినుంచీ కొద్దిగా గురక ప్రారంభమైంది,

ఆశ్రమపెద్దయులు శ్రీ జి. వి. సుబ్బయ్యశాస్త్రి, స్వామి సీతారాం స్థితి జాగ్రత్తగా కనిపెడుతూవున్నారు. శ్రీ దేవేంద్రుడుగారు గత పాయంత్రం కథాకాలక్షేపం చేశారు.

శ్రీ విశ్వనాథంగారి రాక

ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం, జానిలాల్ గోపాలకృష్ణయ్యగార్లు నేటిఉదయం స్వామీ సీతారాంను చూచారు. ఆశ్రమంలో ఒక అరగంటవుండి తిరిగి వారు గుంటూరు వెళ్లారు.

విశ్వనాథంగారికి స్వామీజీ ప్రశ్నలు

నూచెరుకుపల్లి విలేఖరి ఇలా తెలియజేస్తున్నాడు.

నిన్న అనగా 12 న స్వామీజీ అతి కష్టంమీద 4 బొన్నుసీళ్ళు త్రాగారు. మాట అస్పష్టంగావుంది. నిన్న ఎక్కిళ్ళు రాలేదు. అప్పుడప్పుడు కుడిచెయ్యి కాలు పనిచేయడంలేదు. అతి నీరసంగా వున్నారు.

ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథం, శ్రీ జానిలాల్ గోపాలకృష్ణయ్యగార్లు దేవాదాయాల కమిషనరు శ్రీ వరప్రసాదరావుగారు తెలితెలుకు నేడు స్వామీజీని సందర్శించారు.

"మద్యనిషేధం విషయమై యేమి చేయతలచారు?" అని స్వామి సీతారాంగారు శ్రీ విశ్వనాథంగారిని నీరసంగా అస్పష్టంగా ప్రశ్నించారు.

"ఈ సమస్య 140 మందికి సంబంధించింది" అని మంత్రిగారు సమాధానమిచ్చారు. మద్యనిషేధం కొనసాగించాలని తీర్మానించవలసినదిగా 'స్వామి సీతారాంకోరగా 'ఆలోచిస్తాం' అని జవాబిచ్చారు.

"మీరు ఆలోచించండి. తమ ఆలోచనలు తేలేవరకు యీ దీక్ష సాగిస్తూవుంటాను" అని అతి కష్టంమీద శ్రీ సీతారాం అన్నారు. శ్రీ గోపాలకృష్ణయ్యగారిని కూడా మద్యనిషేధం కొనసాగించుటకు కృషి చేయాలని కోరారు.

మంత్రిగారు ఆశ్రమంలోని కోటలక్ష్మయ్యనాయుడు వైద్యశాల, ఆయుర్వేద ఔషధాలయం, అక్షరవిలాస్ ప్రెస్, చూచారు. లేదప్రచురణ విషయమై స్వామిజీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రభుత్వ సహాయం విషయమై ప్రయత్నిస్తామన్నారు. పీదప పేద విద్యాలయంచూచి, విద్యార్థుల విజ్ఞప్తుల విందుకున్నారు.

బొంబాయి దగ్గర పడవప్రమాదం

7 గురి అదృశ్యం

బొంబాయి, మార్చి 13: నేటిఉదయం బొంబాయికి 8 మైళ్ల దూరంలో 'జానకి' అనే రవాణానౌక మునిగిపోయినందువల్ల నేటి రాత్రివరకూ 7 గురు మాత్రం కనిపించకుండా ఉన్నారు. మొత్తం నౌకలోఉన్న 40 మందిలో మిగిలినవారిని రక్షించబడ్డారు.

రేడియో యంత్రాలు లేనందువల్ల ఓడనావికులు ఇతరులకు ప్రమాదం తెలియజేయలేకపోయినారు. ఓడ ఒకరీ ఒకగటంతోనే నీళ్లు నిండకుండా, తిటాలున బోర్లా తిరిగిపోయింది. అందువల్ల నీళ్లమీదనే తేలుతున్న ఓడను పట్టుకుని సముద్రంలో వెళ్లాడుతున్న 18 మందిని జలబిందు అనే ఓడకాపాడి, ఇతరనౌకలకూ, రేవు అధికారులకూ రేడియోద్వారా ప్రమాదాన్ని తెలియజేసింది.

పాక్ ప్రధాని ఇండోనీసియా ప్రయాణంలో ఆంతర్యం

దూర ప్రాచ్య రాజ్యాలతో ప్రత్యేక కూటం?

కరాచీ, మార్చి 18: మనిలా, బాంకాక్, కరాచీ ఒప్పందాన్ని ఒకదాన్ని కదుర్చుకొని, దానిలో ఇండోనీషియాగూడా చేరుతుందేమో కదిసి చూడటానికిగాను పాక్ ప్రధాని మహమ్మదాలీ జకార్తాకు ప్రయాణం పెట్టుకున్నట్లు, ఆ ప్రయాణంయొక్క అర్థం ఇదే అయివున్నట్లు తెలుస్తున్నది.

పాక్ ప్రధాని మహమ్మదాలీ సీలోనులో జరిగే ఆసియా ప్రధానుల మహాసభకు పోయేముందు ఇండోనీషియాకు పోతానని ఈ మధ్య ప్రకటించివున్నారు. ఈ పోయినప్పుడు ఆయన ఈ మనీలా బాంకాక్-కరాచీ ఒప్పందాన్ని గూర్చి అధికారులతో చర్చించగలరని, టర్కీ - పాకిస్తాన్ ఒప్పందంమీద సంతకాలు జరిగేలోపలనే ఈ ఒప్పందంగూడా ఒక రూపాన్ని పొందేటట్లు చూడాలని ఈయన ఆశిస్తున్నాడని విజ్ఞులయిన రాజకీయ పరిశీలకులు తెలియజేస్తున్నారు.

ఈ సందర్భంలో ఇండోనీషియాతో పనిచేస్తున్న విలిత్రేమల రాయబారిశ్రీ, కరాచీలో గూడా రాయబారిగా పని చేయడానికి పాకిస్తాన్ అంగీకరించింది. ఈ అంగీకారం యొక్క అర్థం ఏమిటా అని ఇప్పటి రాజకీయ వర్గాలవారు ఆశ్చర్యం పడటమే గాక, పై వ్యవహారాల దృష్ట్యా దీన్ని గమనీయమైన అంశంగా గ్రహించవలసి వున్నదని భావిస్తున్నారు. జకార్తాలో ఈ ఒప్పందాన్ని గూర్చిన చర్చలు జరిగేటప్పుడు పాకిస్తాన్‌లోని విలిత్రేమల్ రాయబారి గూడా అక్కడ వుండవలసిన అవసరాన్ని పురస్కరించుకొని ఈ యేర్పాట్లు జరుగుతున్నట్లు విజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు.

అదీకాక గతవారంలో పాకిస్తాన్ తాయిలాండుకు చేరి రాయబారిని నియమించడానికి నిశ్చయించింది. ఇంతవరకు బర్మాలో వుంటున్న పాక్ రాయబారి, తాయ్ లాండులో రాయిబారిగాగూడా పని చేస్తూ వస్తాడు. ఇప్పుడు ఈ ఏర్పాటును ఇటు మారుస్తున్న యత్నంలో గూడా ఈ ఒప్పందాన్ని సరించిన అర్థాన్ని పరిశీలన చేస్తున్నారు. (డి. ఎస్. ఎస్.)

పాక్ అమెరికా సైనిక ఒప్పందం

సరిహద్దురాష్ట్రి ప్రతిపక్ష నాయకుని విమర్శ

పెషావర్, మార్చి 13: పాకిస్తాన్ అమెరికాతో చేసుకుంటున్న సైనిక ఒప్పందాన్ని సరిహద్దు రాష్ట్రి శాసన సభ జాతీయ ప్రతికూల పక్ష నాయకుడు మంక్ పీర్ విమర్శించారు.

యు. పి ఐ - ఫ్రాన్స్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ ఆయన తన అభిప్రాయాన్ని ఈ విధంగా తెలియజేశారు:

"ఆ ఒప్పందపు వివరాలేవీ ఇంతవరకూ బయటపెట్టలేదు. కనుకనన్నో సందేహాలకు దారి తీస్తున్నది. అమెరికా ఇంతవరకూ ప్రపంచ శాంతి కోసం నిజమైన కృషి నేనూ చేయలేదు. కనుక శాంతి పేరుతో యుద్ధాన్ని తీసుకువచ్చే ఇటువంటి ఒప్పందాలన్నిటినీ నేను ప్రతిఘటిస్తాను."

మంక్ పీర్ సరిహద్దు రాష్ట్రంలో చాలా పలుకుబడి గల మతాధికారి. గత సం॥ నైనావల్లిన పాక్ శాంతిసంఘానికి ఆయన నాయకుడు.

గఫార్ ఖాన్ స్వరాష్ట్రానికి పోనివ్వరట

జైలునుంచి విడుదల అయిన తర్వాత ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వెల్లడించిన అభిప్రాయాల మూలంగా, పాక్ ప్రభుత్వం ఆయన్ను స్వరాష్ట్రమైన సరిహద్దు రాష్ట్రం పళ్లేందుకు అనుమతించదని కరాచీ పత్రిక 'డాన్' నేడు వెల్లడించింది. లాహోర్ రాజకీయ వర్గాలద్వారా ఈ వార్త తెలిసినట్లు డాన్ వెల్లడించింది.

పశ్చిమ పరిశ్రమలో ఇండియాతో పోటీ

పాకిస్తాన్ పశ్చిమ పరిశ్రమ అభివృద్ధి ప్రస్తుత పద్ధతిలో పాగేట్లయితే కొద్ది కాలంలోనే పాకిస్తాన్ ఇండియా, జపాన్‌లతో పోటీ చేయగలదని పాక్ పంజాబ్ పరిశ్రమల మంత్రి నేడు లాహోర్ లో ద్వితీయ అఖిల పాకిస్తాన్ టెక్స్‌టైల్ పారిశ్రామిక సభలో ఉద్ఘాటించారు. ఉత్పత్తిలో పదోవంతు ఎగుమతికి అనుమతించబడుతుందని ఆయన తెలియజేశారు.

సింధు రాష్ట్రంలో మద్య నిషేధం

సింధు రాష్ట్రంలో మద్య నిషేధాన్ని ప్రవేశ పెట్టటానికి నిశ్చయించబడ్డదని సింధు ముఖ్యమంత్రి పీర్ జాదా అబ్దుస్ సత్తార్ నేడు శాసన సభలో వెల్లడించారు. దానిని ఎట్లా అమలు జరపాలని ఒక ప్రత్యేక కమిటీ విచారించి సూచిస్తుంది.

ప్రస్తుతం పాకిస్తాన్‌లోని ఇతర భూభాగ రాష్ట్రాల్లోనూ-పంజాబ్, సరిహద్దు రాష్ట్రం, తూర్పు పాకిస్తాన్ లలో-మద్యనిషేధం అమల్లో ఉన్నది. దీనిని కరాచీ నగరంలోకూడా ప్రవేశపెట్టాలని పాక్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

శ్రీ చిదంబరం చెట్టియార్ మృతి

సింగపూరువద్ద జరిగిన ఘోర విమానప్రమాదంలో

మద్రాసు, మార్చి 14: శ్రీ యం. సి. టి. యం. చిదంబరంచెట్టియార్ గారు తమ బ్యాంకి భీమా వ్యాపారం నిమిత్తం దూరప్రాచ్య పర్యటనకై మదరాసు నుండి ఫిబ్రవరి 21 వ తేదీన బయల్దేరి, రంగూను, సింగపూరు, జకార్తాలకు వెళ్లి మదరాసుకు తిరిగివస్తూ ఉండగా, ఆయన ప్రయాణంచేస్తున్న విమానం సింగపూరులో దిగుతూన్న సమయంలో నేలమీద కూలి నిన్న ప్రమాదం జరిగింది; శ్రీ చెట్టియార్, ఇంకా 32 మంది ఈ ప్రమాదంలో మరణించారని తెలియజేయడానికి చింతిస్తున్నాము.

శ్రీచిదంబరంచెట్టియార్ నగరత్తార్ సంఘం ప్రముఖసభ్యుడు, దక్షిణదేశంలో విఖ్యాతి వ్యాపారస్థుడు. పారిశ్రామిక వేత్తకి. వారు యునైటెడ్ ఇండియా జీవిత భీమాకంపెనీ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుకు, భారతదేశపు మొట్టమొదటి రయాన్సు ఫాక్టరీఅయిన ట్రావన్కూరు రయాన్సుకంపెనీలకు అధ్యక్షుడుగాకూడా పని చేస్తుండేవారు. ఆజాక్సు ప్రొడక్ట్సు లిమిటెడ్, ఈస్టుఇండియా డిస్టిలరీస్ షుగర్ ఫాక్టరీ, మైసూరు పేపరుమిల్సు మొదలైన అనేక కంపెనీల వ్యాపారంతో కూడా వారికి సంబంధముండేది.

శ్రీ చెట్టియార్ గారు విద్యావిషయంలోకూడా శ్రద్ధవహించి మదరాసులో రెండు విఖ్యాతి ఉన్నతి పాఠశాలలను తన తల్లితండ్రుల పేరుతో స్థాపించారు.

సుమారు 46 యేండ్లవయస్సు మాత్రమే కలిగిన శ్రీ చిదంబరంచెట్టియార్ గారికి భార్య, ఇద్దరుకుమారులు, తనకంటే చిన్నసోదరులు ఇద్దరు ఉన్నారు.

శ్రీ శ్రీ ప్రకాశ్

మదరాసు, మార్చి 13: మదరాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ్ గారు, వారి తండ్రి శ్రీ భగవాన్ దాస్ గారితో కలిసి నిన్న గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడ నుండి మదరాసుకు తిరిగి వచ్చారు.

పురపాలక సంఘాల బాధ్యత

(1-వ పేజీ తరువాయి)

సిఫారసు, అసంఘంవారు తమనిఫార్సులన్నీ ఏకగ్రీవంగా చేశారు.

మద్రాసురాష్ట్రం విభజించబడిన తరువాత ఆంధ్ర, మద్రాసురాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలులు రెండూకలిసి పనిచేస్తే బాగుంటుందని నేను సూచించాను. కాని, ఆ సూచన మద్రాసురాష్ట్ర శాఖవారికి ఆమోదయోగ్యం కాకపోయింది. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంతకంటే త్వరగా ఈ సమావేశం ఏర్పాటుచేయడం వీలుకాకపోయింది.

ఆ తరువాత విద్యుచ్ఛక్తి సప్లయి పంపిణీ స్వాధీనపరచటం చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన విషయంకూడా ప్రస్తావించి, ఈ సమస్యల పరిష్కారానికి తగు సూచనలు చేయవలసిందిగానూ, ప్రజోపయోగకరమయిన విధంగా పురపాలక సంఘాల చట్టం సవరణకు బిల్లులు ప్రవేశపెట్టవలసిందిగానూ శాసనసభ్యులు శ్రీ తిమ్మారెడ్డిగారికి చలపతిరావుగారు విజ్ఞప్తిచేశారు.

ఆర్థికమంత్రి ప్రసంగం

ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఈ సమావేశానికి కొక ఆంధ్రరాష్ట్ర పురపాలకసంఘాల అధ్యక్షుల మండలికి కూడా తాను ప్రారంభోత్సవం జరుపుతున్నా నన్నారు ఆ సందర్భంలో ఆయన ఇలా ప్రసంగించారు.

"పురపాలకసంఘాలు నిజమైన స్వతంత్రి ప్రజాస్వామిక పరిపాలనా వ్యవస్థలుగా రూపొందడానికి వీలుగా పురపాలకసంఘాల చట్టాన్ని సవరించాలి. రత్నప్రభాపతి ముదలియార్ కమిటీ తియారుచేసిన నివేదిక ఉన్నది. అది దోవ చూపుతున్నది. మండలి సూచనప్రకారం మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంఘమిది. ఆ నివేదికను ప్రచురించడం న్యాయం. చలపతిరావుగారు చెప్పినట్లు దాన్ని ఇంతవరకు రహస్యంగా ఎందుకు ఉంచారో ఎందుకు ప్రచురించలేదో నాకు తెలియదు. (ఈ సందర్భంలో అప్పటి మద్రాసుప్రభుత్వం ఆ సంఘాన్ని నియమించిందనీ, అది మొదటిశ్రేణికి చెందిన సంఘమనీ చలపతిరావుగారు అన్నారు.) ఏమయితే ఇరవయి అయిదు పేజీలకు మించని చిన్నని నివేదిక అయితే ఆంధ్రప్రభుత్వం దాన్ని ప్రచురించుతుంది. ఒకవేళ అది పెద్దని నివేదిక అయితే ఆంధ్రప్రభుత్వం దాన్ని ప్రచురించలేదు. దాన్ని ప్రచురించడానికి అనుమతించమని మద్రాసుప్రభుత్వానికి వ్రాయడం ఆంధ్రప్రభుత్వానికి ఇష్టంలేగు. అది దీర్ఘమయిన నివేదిక అయినా దానిలోని సిఫార్సులను ప్రభుత్వం ప్రచురించి, వీటిలో వేటిని అంగీకరించడానికి వీలవుతుందో పరిశీలించుతుంది. ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటాను. పరిపాలనను వికేంద్రీకరింపచేయడం అవసరం. ఆదృష్టితో నే జిల్లాబోర్డులనురద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలనం కొనిజంగా సమన్వయం చేసే ప్రభుత్వాన్ని రూపొందించాలని మా సంకల్పం. రాష్ట్రంలో నిజమయిన స్థానిక పరిపాలనను నెలకొల్పాలని మా ఉద్దేశం. పట్టణాలకు గ్రామాలకూ తేడాలేదు. కాకపోతే పరిమాణంలో మాత్రం కొంచెం తేడాఉన్నది. ఈ మండలి తిరిగి సమావేశమయ్యేలోగా పురపాలక సంఘాల పరిపాలనా పునర్ వ్యవస్థీకరణకు ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది. అప్పుడు మీ మండలి సంతోషించవచ్చు. ఏమి చేస్తే ఏమి జరుగుతుందోనని ప్రభుత్వం ఏమీ కాకుండదు. ఒకపారి ఖైదీల విడుదలకు ఉత్తర్వులను ఇవ్వడం ఇటువంటిపనే. అయితే అటువంటి సాహసపు పనులు వాటంతట అవి సమర్థనీయంగా ఉండాలి. దానికి సంబంధించిన వారు దానిని ప్రశంసించాలి. ఈ విషయంలో పురపాలక సంఘాధ్యక్షులు ప్రభుత్వంతో సహకరించాలి. రాష్ట్రంలో వినూత్న వాతావరణం సృష్టించాలి. ఒక నూతన దృక్పథం పెంపొందాలి. నిజాయితీతో వ్యవహరించాలి. ప్రజాశ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలి. పురపాలక సంఘాలు ప్రజలకు వినియోగపడాలి. ఈ సమావేశం జయప్రదం కావాలి. మీ సమాలోచనలు ఫలప్రదం కావాలని నా ఆశిస్తున్నాను."

స్థానిక పరిపాలనామంత్రి ప్రసంగం

మంత్రి తిమ్మారెడ్డిగారు తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఆంధ్రలోని పురపాలక సంఘాధ్యక్షులందరితో స్వయంగా మాటాడాలనుకున్నాను. కనుక ఈ సమావేశం జరగడం నాకు ప్రత

క్రీడారంగం

మద్రాసు హార్డ్‌కోర్ట్ టెన్నిస్

మద్రాసు, మార్చి 13: మైలాపూరు క్లబ్బులో జరుగుతున్న మద్రాసు రాష్ట్ర హార్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలలో నేడు ఆర్. కృష్ణన్, టి. కె. రామనాథన్‌లు తిరిగి డబుల్స్ చాంపియన్ షిప్పును పొందించారు. వాళ్లు ఎం. ఎ. యం. రామస్వామి, విష్ణు మోహన్‌లను ఫైనల్సులో ఓడించారు. (6-2, 6-1, 6-2.)

సింగిల్స్ సెమిఫైనల్సులో కృష్ణన్ సి. రామచంద్రరావును (6-3, 6-1), విష్ణుమోహన్ పి. యస్. శేషాద్రిని (6-4, 1-6, 6-4) ఓడించారు. రేపు వీరు ఫైనల్సులో పోటీ చేస్తారు.

రన్‌జిట్రోఫీ ఫైనల్సు

ఇందూరు, మార్చి 13: నేడిక్కడ బొంబాయి, హోల్కార్ జట్లు మధ్య ప్రారంభించిన రన్‌జీ ట్రోఫీ ఫైనల్సు పోటీలో హోల్కారు జట్టు ఆట ముగింపు వేళకు 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. సర్వటే 82, రంగనేకర్ 54 పరుగులు చేశారు. ఆట రోజులు మిగతావి.

హోల్కార్ మొదటి ఇన్నింగ్స్—అర్జున్ నాయుడు (కాప్ టెస్టు నే, జాల్ శంకర్) 1, ఎన్. ఆర్. నివ్సార్కర్ (ఉమిగర్, గుప్తే) 25, ముమాక్ ఆలీ, (గుప్తే) 21, సర్వటే (గుప్తే, మంకడ్) 82, రంగనేకర్ (తమానే, సుందరం), ఎం. ఎం. జగ్‌దాలే (శంకర్) 28, ధనవాడే (అవుటు కాలేదు) 10, జె. ఎన్. భాయా (అవుటు కాలేదు) 5, ఎక్స్‌ట్రాలు 10, మొత్తం 6 వికెట్లకు 231.

బౌలింగ్‌లో శంకర్ 37 పరుగులకు 2, వి. గుప్తే 78 పరుగులకు 2 వికెట్లను తీసుకున్నారు.

హోల్కార్ 292 కి అవుటు

ఇందూర్, మార్చి 14: నేడు లంచ్ విరామసమయానికి హోల్కార్ జట్టు మొదటి ఇన్నింగ్స్ 292 పరుగులకు పూర్తి అయింది.

రేడియో

మంగళవారం, మార్చి 16వ తేదీ

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు వలె 1-40 హిందీలో వార్తలు 2 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు 3 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 కె. వేంకటరాజారావు వీణ 5-45 సంగీతకచేరి 6-15 స్థానిక ప్రకటనలు 6-20 జాతీయోద్యమ చరిత్రం 6-30 జాతీయోద్యమ (కథ) 6-50 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగు వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి ఇవటూరి చెల్లాయి గిడుగు భారతి 7-30 వాద్యబృందము 7-15 గీతి మంజరి (కథ) 8 కె. వేంకటరాజారావు వీణ 8-30 ఎం. వెదకుమారి 9 ఆంగ్లమున వార్తలు 9-15 తేదీతిపొలభ్యం (ఆంగ్ల ప్రసంగం.)

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్యసమ్మేళనం 7 తమిళమున వార్తలు 7-30 పురాణం పురుషోత్తమశాస్త్రి (గాత్రం) 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళా మండలి 1-30 గీతిమంజరి (కథ) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (కథ) 2 కథ. 2-10 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం), 4-30 పాశ్చాత్య సంగీతము (కథ).

సా॥ 5-30 ఎస్. రాజమ్మాళ్, వయోలిన్, 6 ఆంగ్లమున వార్తలు 6-15 ఎస్. కృష్ణమూర్తి (గాత్రం), 7 పెరియపురాణ కీర్తనలు, పార్వతీ మహాదేవన్, 7-15 తమిళమున వార్తలు 7-30 ఇందుకోటి ఇండియర్: వెంకటవర్దం (చర్చ), 7-50 తిరుచ్చి వలె, 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీ పాఠము, 9-30 మద్రాసు (బి) వలె

మదరాసు (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) వలె. 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, 1 తిరువెంబావై: కాంచీపురం, జి. పారంగపాణి చెట్టియార్, 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతిమాలిక (కథ), 1-50 తెలుగున వార్తలు 2 పారంగి నిలయ విద్యార్థులకు, 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె, 6-15 పాయం సంగీతం (కథ), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం: ఇవటూరి చెల్లాయి గిడుగు భారతి, 7-30 బిందుకోట్ల భారతీయులు: పంచకులము, (చర్చ) ఎమ్. వి. నరసింహంపంతులు, పండితాధ్యుని వాగీశ్వరరావు 7-50 మద్రాసు ఎ వలె 9-15 ఇరుందువారై (నాటిక), 9-30 నవ సంధితి: నృత్యసంగీతం: నిర్వహణ ప్రొఫెసర్ సాంబమూర్తి: నటీనటవర్గం: ఎమ్. ఎమ్. దండపాణిదేశికర్, పండనల్లూరు ముత్తయ్యపిళ్లై, తంజావూరు కృష్ణమూర్తిపిళ్లై, కొన్నకోల్ వైద్యలింగంపిళ్లై, వృత్యం పి. పద్మలోచని.

హైదరాబాదు

ఉ॥ 6-55 స్వాగతం (కథ), 7-0 తెలుగున వార్తలు, 7-15 టి. సులోచన: వీణ, 7-45 సహదేవసింగ్: భజన్, 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు. 8-30 ఖయాల్, 8-35 సహదేవసింగ్: భజన్.

మ॥ 12-30 మంగళగానే (కథ), 12-50 మరాఠీలో వార్తలు, 1-0 మహిళా సమాజం, 1-15 నాదస్వరం (కథ), 1-15 తెలుగున వార్తలు.

సా॥ 5-30 ఖయాల్, 5-45 సహదేవసింగ్: భజన్, 6-0 మరాఠీలో కార్యక్రమం, 6-30 తబలా సహదేవ (కథ), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ, సంస్కృత నాటక కథలు (ప్రసంగం) అడపా రామకృష్ణరావు, 7-0 తెలుగున వార్తలు, 7-15 గ్రామసీమ, ప్రభావతి ప్రద్యుమ్నము, కావ్యపఠనము, 7-45 కన్నడమున వార్తలు 8-0 పుస్తకపరిచయము, 8-15 శ్రోతల ఉత్తరాలు, 8-20 గీతావళి: ఉపద్రష్ట కృష్ణమూర్తి, 8-30 టి. సులోచన 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 సుహాల్ చారీ (ఉర్దూ నాటిక), 10 ఖయాల్.

కొరియాలో భారతసేవ సాధించిన ప్రతిష్ఠ

నాల్గవజట్టు స్వాగతసభలో రాజాజీ ప్రశంస

మద్రాసు, మార్చి 14: భారతసైనికులు, శాంతిపాధనకు ఎంత బాగా కృషి చేశారో, యుద్ధంపట్ల అంతి బాగానూ పోరాడాలని మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం కొరియానుంచి మేజర్ జనరల్ థొరట్ గారి ఆధ్వర్యాన వచ్చిన నాల్గవ కాపలాదళ బృందానికి కోట ఆవరణలో ఇచ్చిన అల్పాహార విందుసందర్భంలో చెప్పారు.

విందుకు లెఫ్టినెంట్ జనరల్ ఎస్. ఎం. శ్రీనాగేశ్, (దక్షిణ ప్రాంతి సేనాని) బ్రిగేడియర్ గురుబక్ష్ సింగ్, బ్రిగేడియర్ చౌదరి, మద్రాసుప్రాంతి సేనాని మేజర్ జనరల్ కటోచ్, మద్రాసు చట్టసభ అధ్యక్షులు డా॥ పి. వి. చెరియన్ ప్రభృతులు వచ్చారు.

శ్రీ రాజగోపాలాచారిగారు తమ ప్రసంగంలో ఇల్లా చెప్పారు: "మా పక్షాన, ఒకవిధంగా భారతప్రభుత్వ పక్షాన మీకు స్వాగతమివ్వడం మాకు మహాభాగ్యంగా ఉంది. కొరియా నుంచి నౌకతిర్యాతి నౌకపై వస్తున్న సైనికబృందాలకు మన ప్రజలు పెద్దవారు గనుక యథోచితమైన సత్కారం చేస్తున్నారు. లేకపోతే ఇంతకన్న వాళ్లయిదు దీపాలకులకు సమానమైన విధంగా సత్కారాలు చెయ్యాల్సిము, అయితే దీపాలు లేని వెలితిని హృదయపూర్వకమైన ప్రశంసను వెల్లడించడం ద్వారా భర్తీ చేస్తున్నాము."

"మన సైనికులు అపూర్వమైన శాంతివిజయాన్ని సాధించారు. ఇది సైనికులకు కొత్తపాత్ర. శాంతి కార్యాన్ని మీరు ఎంతఘనంగా సాధించారో యుద్ధంపట్ల చిన్నప్పుడు యుద్ధ కార్యాన్నిగూడా అంతఘనంగానూ సాధిస్తారనడానికి ఎట్టి సంశయమూ లేదు. మీరు సైనికులుగా నిపన్యాసులుగారని జాపకం ఉంచుకోబడి ఎవరిధర్మాన్ని వారు నిర్వర్తించాలని భారతి ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నవి. అయితే పన్యాసులు ఈ వాడుగూడా పోరాటానికి తెలపడుతున్నారు. కొత్త విద్య మంచిదిగాదు. గనుక వారాపనికి తెలపడరని ఆశిస్తున్నాను."

"యుద్ధకాలంలో కన్న శాంతి కాలంలో సైనికులపని కష్టం. అంతా మరచిపోయి పోరాడి చంపడం సులభమే. చంపుతుంటే సిద్ధం గావడానికి, చంపడానికిగూడా సిద్ధం గావడం కష్టం. యుద్ధంలో పోరాటం కన్న యుద్ధానికి సన్నద్ధం కావడం కూడా కష్టం."

"ప్రపంచంలో శాంతి భద్రతలు రావడం లేదు. ఇంకా అరాచకంగానే ఉంది. ఈ పరిణామంలో పశువుదశకు నుంచి మానవదశకు వచ్చేవరికి చాలా కాలం పట్టింది. మనిషి మళ్లీ ఆటవిక దశకు పోవడానికి యత్నిస్తున్నాడు. ప్రపంచం ఆ విధంగా యత్నిస్తుండగా భారతదేశం, మనము సవ్యమైన మార్గాన పోవడానికి యత్నిస్తున్నాము. భారతి సైనికులు అటి ప్రభుత్వం అందను నిలచి పోరాడుతారనడానికి ఎట్టి శంకా లేదు."

"మీ పేరాములు తిష్ణయ్య, భారతదేశానికి జగత్ ప్రసిద్ధమైన కీర్తి ప్రతిష్ఠల వార్జించారు. ఈ కీర్తి ప్రతిష్ఠలకు అర్హమైన విధమైతను మనవారు కలిగి ఉండాలి. వచ్చిన ప్రతిష్ఠ నిలుపుకోడానికి పూర్వంకన్న నియమ నిగ్రహాలలో సద్వర్తనులై మెలగడం హెచ్చు అవసరం. ఇది అప్పుతెచ్చుకున్నట్టు విడీ కడుతూ ఉండాలి. పూర్వం ఆర్జించుకున్న ప్రతిష్ఠతో తృప్తిపడక ఆ ప్రతిష్ఠకు భంగం లేకుండా వ్యవహరించాలి."

"మన సైనికులు మంచి ప్రతిష్ఠ వార్జించారు. భారతి సైనికుడు పెద్ద మనిషి అని ప్రపంచ వాయకులంతా పొగడారు, అన్ని పరిస్థితులలోను పెద్ద మనుష్యులుగా మెలగడం పెద్దమనుష్యులుగా ఉండడం మీరు అదీ పాధ్యమని చూపింద గలరాలి. మంచి సైనికులు గను, మంచి పెద్ద మనుష్యులుగను మెలగండి. మన సైనికులు మన కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చెయ్యాలి. పూర్వంకన్న కష్ట తరమైన పరిస్థితులలో మీరు భారతి వస్తానికి వచ్చారు. మీరు చేసిన పనికి కొంత విశ్రాంతి మీరు తీసుకోవాలిగాని, విశ్రాంతి లభించే సమయకాలం లేదు. మీరు ఆయుష్మంతులై వాకన్న బాగా బలవంతులై వర్ధిల్లాలని ఆశీర్వదిస్తున్నాను" (దీర్ఘ హర్షం).

మద్రాసు ముఖ్యమంత్రి చేసిన ఆంగ్లోపన్యాసాన్ని కల్నల్ ఎస్. ఎస్. చౌదరి హిందూస్థానీలో అనువదించగా ముఖ్యమంత్రి వారిని ప్రశంసించారు.

మేజర్ జనరల్ థొరట్ యిలా సమాధానమిచ్చారు: "మాకు మాబృందానికి మీరిచ్చిన అపూర్వ స్వాగతానికి మా జోహారులు. మీరు మాకుకనకవర్షం కురిపించినా మాకు అది వద్దు. యీ హృదయపూర్వక స్వాగతాన్ని మేము కోరుకుంటాము అని మేము చెబుతాము. మేము చెప్పింది సత్యమో అసత్యమో నిర్ధారించి చెప్పవలసినది భారతి వాయకులు భారతి ప్రజలు. మానవ కారుణ్యదృష్టితోను, నిష్పాక్షికమైన బుద్ధితోను మా విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడానికి యత్నించాము. ఉభయపక్షాలను అన్ని వేళల్లోను మేము తృప్తిపరచలేకపోవచ్చు. ఉభయపక్షాల పరస్పరభిన్న దృక్పథాలు కలిగిఉన్నప్పుడు అది పాధ్యం గాదు. ఏది యేమైనా మేము చేసిన పనికి భారతిప్రజ, ప్రభుత్వం సంతోషించినపుడు మాకెట్టి బాధ లేదు. భారతిప్రజ మాయందు ఉంచిన విశ్వాసమే మాకు శ్రీరామరక్ష అయినది. అదే మాకుబలము. అందువల్ల మా నైతిక బల సంపదకు ప్రజలే ఆధారం గనుక ఆ కీర్తిప్రతిష్ఠలన్నీ వారిచే (హర్షం) సైనిక బృందం రాజాజీకి జేజేలు చేసింది.

కేసరి హైస్కూలు విద్యార్థులకు వీడ్కోలు

న్యాయమూర్తి సత్యనారాయణ రావుగారి ఉద్బోధ

మదరాసు, మార్చి 11: "కేసరి హైస్కూలు అరవఫారం విద్యార్థులు తమ హెడ్మాస్టరు ఉపాధ్యాయులకు వీడ్కోలువిందును 10-3-54 రోజున కేసరిహైస్కూలు భవనములో జరిపిరి. న్యాయమూర్తులు శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణ రావుగారు అధ్యక్షతి వహించిరి.

బాలురలోగల దోషములను దిద్దగల బాధ్యత ఉపాధ్యాయులదనీ, అట్లు వారు చేసినందుకు ప్రతిఫలముగా అందరు విద్యార్థులు అత్యుత్తమ తిరగతిని ఉత్తీర్ణులగుదురని తా మాశించుచున్నామనిరి.

విద్యార్థులు ఏవిధమైన జీవనవృత్తుల నవలంబించినను, వారిని వృద్ధిలోనికి తెచ్చిన యీ విద్యాసంస్థను, దాని స్థాపకుడైన శ్రీ కేసరీగారిని మరువరాదని బోధించిరి.

బాలబాలికలందరు ఆదర్శప్రాయమైన నడవడికతో మనస్పర్ధలను కడకుద్రోసి, ఐకమత్యముతో మెలగి, దైవభక్తికలిగి, ఆంధ్ర జాతీయభ్యున్నతికి తోడ్పడి జేజేక్షేమునకై పాటుబడి, మనవిద్యాసంస్థకు గౌరవ ప్రతిష్ఠలు సంపాదించమని ఆదేశించిరి.

పాఠశాలయందు చదువు బాలబాలిక లందరు తమపరీక్షలలో ఉత్తీర్ణులైనప్పుడే పాఠశాలకు గౌరవముండునని నొక్కివక్కాణించిరి. పరీక్షలు సమీపించినందున సంపూర్ణ కృషి చేసి అందరు ఉత్తీర్ణులు కావలెనని ఆశీర్వదించిరి.

ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వెంకట్రాజుగారు బాల బాలికలనుద్దేశించి విద్యార్థులు గడించిన విద్యాబుద్ధులు సత్ప్రవర్తన, శీలములే ఉపాధ్యాయులు గడించిన నిధి, సంపదలనియు, కేసరిహైస్కూలు విద్యార్థులు దిన దినప్రవర్ధమానులై ఆదర్శ విద్యార్థులుగా ఉందురని విద్యాసంస్థ యొక్క ఉద్దేశమనియు నుడివిరి."

జాతీయ గీతములతో, జనగణ మంగళములతో సభముగిసెను.

ఒక పెద్దప్రాజెక్టుకు ఇప్పటి ప్రణాళికలో స్థానం

త్వరలో కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయానికి రానున్నదని ఉప ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, మార్చి 13: ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారిగారిని తిరుపతిలో నిన్న కలుసుకొని ఆంధ్రలో పెద్దప్రాజెక్టులను ప్రస్తుతం అమలుజరుగుతున్న పందవర్ష ప్రణాళికలో చేర్చేవిషయం దృష్ట్యా, నీటివనర్ల అభివృద్ధి సమస్యలను గురించి సమాలోచనలు జరిపారు.

సంజీవరెడ్డిగారు తిరుపతినుంచి ఇక్కడికి యీ వేళ వచ్చారు. పత్రికా విలేఖరులతో ఆయన యిలా చెప్పారు:

"అనేక విషయాలనుగురించి శ్రీ కృష్ణమూచారిగారితో మాట్లాడాను. ఆంధ్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీ కృష్ణమూచారి గారు సానుభూతితో గమనించారు. ఈ కొత్తరాష్ట్రానికి ప్లానింగు కమిషన్ సహాయపడుతుందని ఆయన హామీ యిచ్చారు.

"మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు, తుంగభద్ర ప్రాజెక్టులనిర్మాణం చివరిదశలో వున్నది. కనుకవాటిని పూర్తిచేసే విషయంలో రాష్ట్రప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయపడకతప్పదు. తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణం యీ ప్రాజెక్టులో ఒకభాగం."

ఆంధ్రప్రభుత్వం ప్లానింగు కమిషనుకు సిఫార్సు చేసిన పది పెద్దప్రాజెక్టులలో ఏదన్నా ఐకటి ఇప్పుడుఅమలులో వున్న పందవర్ష ప్రణాళికలో చేర్చబడే అవకాశం ఉన్నదా? అని ప్రశ్నించగా యీ విషయంగురించి కేంద్రప్రభుత్వం అద్యతన భావిలో ఒక నిర్ణయానికి వస్తుం దనుకొంటున్నామని సంజీవరెడ్డిగారు అన్నారు ఈ ప్రాజెక్టులలో దాదాపు ప్రతిదాన్నీ అమలుజరపడానికి పదేండ్లు పడుతుంది. తగినంత డబ్బుసౌకర్యంతో ఈ ప్రాజెక్టులలో ఒకటి ఇప్పుడు అమలుజరుగుతున్న పందవర్ష ప్రణాళికలో చేర్చబడే అవకాశం లేకపోలేదు. ఆతరువాతి వాటిపని వచ్చేపందవర్ష ప్రణాళికలో కొనసాగించుతారు.

ఇప్పుడు అమలుజరుగుతున్న పందవర్ష ప్రణాళికలో వంశధారా ప్రాజెక్టును చేర్చమని రాష్ట్రప్రభుత్వం కోరిందని కూడా సంజీవరెడ్డిగారు చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల నీటిపారుదల సౌకర్యాల విషయంలో వెనుకబడివున్న శ్రీకాకుళం ప్రాజెక్టుకు చాలాసహాయం జరుగుతుందని కూడా ఆయన వివరించారు.

రాష్ట్రంలో ఒక లక్ష ఇరవై వేల టన్నుల బియ్యం సేకరణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, మార్చి 13: దాదాపు ఒక లక్ష ఇరవై వేల టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం ఇప్పటికే సేకరించిందని అధికారవర్గాలద్వారా తెలుస్తోంది.

ధాన్యసేకరణ జోరుగాసాగుతోంది. ధరను యథాతథంగా ఉంచుతేమే ఆశ్చర్యం లేదా జూన్ ప్రారంభం వాటికి ప్రభుత్వం తలపెట్టిన మూడు లక్షల టన్నులు సమకూడ గలవు.

ధాన్య సేకరణ బాగా కొనసాగుతున్నా, మద్రాసు ప్రభుత్వంతో ఏర్పరచుకున్న కంట్రాక్టు ప్రకారం ప్రభుత్వ స్థాయిలో లక్ష టన్నులు, ప్రయివేటు వ్యాపారస్థుల ద్వారా మరొక లక్ష టన్నులు సంపాదించవలసి ఉన్నా, సంతృప్తికరంగా ఎగుమతులు జరగటం లేదు.

ధాన్య సేకరణ ప్రాంతంలో ప్రతిచోటా ధరలు పడిపోతున్నాయి. నిర్బంధ ధాన్యసేకరణద్వారా వసూలు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించలేదని విశ్వసనీయంగా నొక్కి చెప్పవచ్చు. ఇవాళ ఉన్న వాటికన్నా ధరలు పడవచ్చు.

ఇటీవల బర్మా ప్రభుత్వంతో ఇండియా చేసుకున్న ఒడంబడిక ప్రకారం 9 లక్షల టన్నుల బియ్యం దిగుమతి కావటంతో దేశంలోని ధరలలో ప్రతికూల ఫలితాలు ఖచ్చితంగా రగలవు. ఈ ఒడంబడిక దృష్టితో కేంద్రప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వం ధాన్యసేకరణ కొనసాగించటానికి అనుమతించాలని కోరిన సంగతిని పరిశీలించవలసి ఉంటుంది. ధరలు విపరీతంగా పడిపోయే పరిస్థితిలో రాష్ట్రంలో ఆర్థిక మాంద్యానికి దారితీయవచ్చు.

మద్రాసు, మార్చి 14: ఆంధ్ర రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ ఎ. ఎల్. నర్సింహారావుగారు నిన్న కర్నూలు వెళ్ళారు.

మహాత్మాగాంధీ విగ్రహ ప్రతిష్ఠ

తిరుపతి కౌన్సిల్ నిర్ణయం

తిరుపతి, మార్చి 10: గాంధీవీధి మలుపువద్ద మహాత్మాగాంధీ విగ్రహం వచ్చే సరియైన ఆచ్ఛాదనతో ప్రతిష్ఠించాలని నేడు జరిగిన పట్టణ పురపాలక సంఘ సమావేశంలో తీర్మానించారు. చైర్మన్ శ్రీ పి. యస్. గురవారెడ్డి అధ్యక్షతి వహించారు. తీర్మానాన్ని శ్రీ పి కృష్ణారెడ్డి ప్రతిపాదించారు.

హాథీస్వామి మఠం మహంతు తిరుమలై తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంస్థకు అధ్యక్షులుగా వుండునట్లుగా ధర్మదాయ దేవదాయాల చట్టం (1951) సవరించాలని ఆంధ్రప్రభుత్వాన్ని కోరుచూ మరో తీర్మానం చేశారు. 1954-55 సం॥ ప్రాథమిక విద్యాబడ్జెటుపై ప్రభుత్వ వుత్తర్వును రికార్డు చేశారు. స్కూలు భవనాల మరమ్మతులకు అగు ఖర్చును ఆమోదించాలని కోరారు.

చాలా పొదుపుగా డబ్బు ఖర్చు చేయాలని జనరల్ పద్దులో అదనపు రెవిన్యూ ఆదాయం రాబట్టుకోవాలని ప్రభుత్వం చేసిన సూచనకూడా రికార్డుచేశారు. (స్వ. వి.)

గాంధి, శ్రీరాములు విగ్రహాలు

కర్నూలు, మార్చి 13: ఇక్కడి ఆంధ్ర శాసనసభా మందిరం ఎదుట మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు గారల నిండు విగ్రహాలు నెలకొల్పడానికి పన్నాహాలు జరుగుతున్నవి.

కాన్‌స్టేబుల్‌ను కొట్టిన నేరం

వందరూపాయలు జరిమానా

తిరుపతి, మార్చి, 7: తిరుమలై పోలీసు సేవనుకు చెందిన మునుస్వామి అనే పోలీసు కాన్‌స్టేబుల్‌ను కొట్టిన నేరానికిగాను యస్. మునిరెడ్డిఅనే వ్యక్తికి 100 రూ. లు. జరిమానా విధిస్తూ అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ కె. వెంకట్రామయ్యగారు తీర్పు చెప్పారు. కె. మునుస్వామితో పాటు మరి యిద్దరిని విడుదలచేశారు. జరిగిన విషయం మిది.

"పోలీసు కాన్‌స్టేబుల్ మునుస్వామి మరికొందరు కాన్‌స్టేబుల్సు గతి సం॥ అక్టోబరు 9 న మునిరెడ్డి (ఒకటవ ముద్దాయి) అనే వ్యక్తిని సారాతీసుకుంటూండగా తిరుమలైలో పట్టుకున్నారు. దీనిపై ముద్దాయికి మరునాడు జరిమానా కూడా విధించబడింది. ఆమరుసటి రోజున మునుస్వామి మంగాపురం స్పెషల్ డ్యూటీపైవెళ్లాడు. అచట ఒకటవ ముద్దాయి మరొక ముగ్గురితో కలిసి కూర్చున్నాడు వారంతా కలిసి కాన్‌స్టేబుల్‌ను తన్నారు.

రెండవ ముద్దాయి ఒక పన్నుపీకేశాడు. "అపన్ను కోర్టులో చూపబడింది. ప్రాసిక్యూషన్ పాత్యుంచివరలో 8, 4, ముద్దాయిలను, పాత్యుంపరిగా లేదన్న కారణాన రెండవ ముద్దాయి జె. మునుస్వామిని మేజిస్ట్రేటు విడుదలచేస్తూ ఒకటవ ముద్దాయికి మాత్రం సెక్షన్ 332 ఐ. పి. సి. క్రింద నేరం చేశాడని నిర్ణయించి 100 రూ. లు జరిమానా విధించారు. (స్వ. వి.)

రేణిగుంట హైస్కూలు తెలుగుపండితుని మృతి

తిరుపతి, మార్చి 10: రేణిగుంటలోని పి. యం. హైస్కూలు తెలుగు పండితులు శ్రీ యం. రామచంద్రశాస్త్రిగారు మొన్న హృద్రోగంతో మరణించారు. వీరి వయస్సు 41 సం॥ లు. ఆ స్కూలులో వీరు 15 సం॥ లు పని చేశారు. (స్వ. వి.)

మాట్లేరులో కలరా

ఒకే కుటుంబంలో 4 గురిమృతి

మాట్లేరు, మార్చి 9: మాట్లేరు లోని శివరావుపేటలో ఒకే ఇంటిలోని ఒకే కుటుంబమ్మలో కలరా వ్యాధికి గురికి పోకగానల్గురు మరణించారు. ఈవ్యాధి ప్రబలకుండా సానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీ యం. గణపతిరావుగారు ప్రత్యేక శ్రద్ధవహించి చాలమందికి కలరా ఇంజక్షన్లు చేశారు.

కాంగ్రెసుసభ్యులుగా చేరాలి

రాజకీయబాధితులకు విజ్ఞప్తి

తెనాలి, మార్చి 10: దేశంలో ప్రస్తుతం యేర్పడియున్న పరిస్థితుల దృష్ట్యా రాజకీయ బాధితులంతా అఖిల భారత కాంగ్రెసుసంఘంవారు నిర్ణయించిన గడువులోగా అనగా ఈనెల 15 లోగా కాంగ్రెసు సంస్థలో చేరాలని ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల సంఘ కార్యదర్శి పసుపులేటి కృష్ణమూర్తిగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

గుంటూరు పురపాలక సంఘం

కార్మికుల సమ్మెవిషయం తిరిగి చర్చించుటకు నిరాకరణ

గుంటూరు, మార్చి 11: మున్సిపల్ కార్మికుల సమ్మె విషయంలో గత వారంలో పురపాలక సంఘంవారు తీర్మానం చేసియున్నారుగాన ఆ విషయం మరల ఈ సమావేశములో చర్చించుటకు వీలులేదని నిన్న జరిగిన పురపాలక సంఘసమావేశములో నిర్ణయింపబడింది. ఈ విషయము పరిశీలించి, నివేదిక సమర్పించుటకు ఒక ఉపసంఘము నియమించ వలసిందిగా శ్రీ జి. తోషిగారు ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయింది. సమావేశమునకు శ్రీ గాంధి చౌదరిగారు అధ్యక్షతి వహించారు.

బందరు, మార్చి 9: శ్రీ కంచి కామాక్షి కాళికాంబ అమ్మవార్ల దేవస్థానమందు ఈ నెల 7 వ తేదీ పాయంకాలం 4 గంటలకు యజ్ఞోపవీత మాధవాబాబ్యులు గారి అధ్యక్షతన పట్టణ విశ్వ బ్రాహ్మణ సభ జరిగింది.

కొత్తగూడెం ప్రాంతంలో దేవ పర్యటన

కొత్తగూడెం, మార్చి 11: భారత ప్రభుత్వపు కమ్యూనిటీ ప్రాజెక్టుల అడ్మినిస్ట్రేటర్ యస్. కె. దేగారు డెవలప్‌మెంటు కమిషనరు జహీర్ అహ్మద్, ఖమ్మం కలెక్టరు జి. వి. ధట్, కొత్తగూడెం డివిజనల్ కలెక్టరు యం. తాన్సారీ, భారతసేవక్ సమాజం కన్వీనరు పర్వా శ్రీనివాసరావుగార్లతో కలసి నిన్న టిదినం తూతక లింగన్న పేట, గుండేపూడి, పిరిపురం, వెంగన్న పాలెం గ్రామాలకు వెళ్లి చూచి వచ్చారు.

భారత్ క్రాస్వర్డ్స్, మద్రాసు. 2

84-వ పోటీ అర్హులు: కేషా కమిటీ:- (1) శ్రీ V. శేషగిరిరావు, M.B.B.S., L.O., M.O., మునిరాబాద్, (2) శ్రీ D. C. దీక్షిత్, L. T. M. (Bom.), A. T. A., (Ind.), తిరుచ్చూర్. (3) శ్రీ J. రాజరత్నం, కాపియర్, M. C. ఒడుక్కు, మదుక్కరై. (4) మిసర్స్ రోస్వర్ తియోడర్, T. B. క్లినిక్, R. H., మద్రాస్-14, (5) శ్రీ A. M. నాడప్, Sr. B. Sc., అల్మి, బెల్గాం.

కో ఆపరేటివ్ క్లియరెన్సు అమ్మకము

భారత ప్రభుత్వ సెన్సు ఫండుద్వారా సహాయము పొందునది లేబిల్ బిరదులో 9-3/8% తగ్గింపు 5-5-1954 వరకు పొడిగింపబడినది

మద్రాసు రాష్ట్రములోని మా ఎంపోరియములలో 6-3-54 వరకు రాబడిన చేనేత వస్త్రాలల్లో యే సమానావిలోన్నా సరే రూపాయి 1 కి 0-1-6 తగ్గింపు మాపగలేది 5-5-1954 వరకు పొడిగింపబడినది.

బిజినెస్ మేనేజరు

ది మద్రాసు హాండులూం వీవర్సు,

కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మద్రాసు.

రైల్వే సర్వీసు కమీషన్, మద్రాసు

ఎంప్లాయిమెంటు నోటీసు నెం. 6/54.

సెంట్రల్ రైల్వే, సికిందరాబాదు డివిజనులో దిగువ వివరించిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి:

తరగతి	జీతం స్కేలు	ఖాళీల సంఖ్య	1-4-54 న వయస్సు
I. ఆఫీసు సహాయకులు	రు. 55-130	పానల్	18 & 25 మధ్య
II. ఉపాధ్యాయుడు	రు. 100-250	ఒకటి	18 & 35 మధ్య
III. తెలుగు పండితుడు	రు. 80-220	ఒకటి	18 & 35 మధ్య

క్రింది వారికి వయస్సు పరిమితి సడలింపబడును: (ఎ) షెడ్యూల్డు కులములు, తెగలవారైనచో 5 సం॥ లున్నూ, (బి) 1950 డిసంబరు తరువాత పాకిస్థాన్ నుండి ఇండియా కు తరలి వచ్చిన నిరాశ్రయ కాందిశీకులకున్నూ, ఆక్రమణలో నున్న జమ్ము & కాశ్మీరుకు సంబంధించిన ప్రదేశములో నుండి వచ్చిన నిరుద్యోగులకున్నూ, 40 సం॥ల వరకున్నూ, (సి) యుద్ధములో పని చేసినవారికి ఆపర్వీసు కాలమున్నూ, తగ్గింపబడును. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ద్వారా దరఖాస్తులు వచ్చినచో (ఎ) (బి) క్రింద పైన తెలిపిన వయస్సు సడలింపు చూపబడును.

యోగ్యతలు:

I-వ తరగతి: మెట్రికులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష ప్యాస్ అయి యుండవలెను.

II-వ తరగతి: బి. ఏ. పార్టు III ఇంగ్లీషు లిటరేచరులోనున్నూ బి. టి. లేక్షా అందుకు సమానమైనట్టిదియు పరీక్ష అయి యుండి హైస్కూలు తరగతులకు బోధించు అనుభవము కలిగి యుండవలెను. మరియు తెలుగుభాషద్వారా ప

కనబడలేదు

13 సంవత్సరాల వయసు. జి. సందరుమార్ (బుల్లి) అనువాడు గల నాకొడుకు 18-2-54 గురువారం మద్రాసు ముఖ్యాలవేటస్థులకు వెళ్లి అదిమొదలు కనుబడుటలేదు. వీనికి ఎడమబుగ్గమీది గుండ్రనిమచ్చ, నిడివి మామున 4 అ. వీని వవ్వగించినవారికి రు 100/- బహుమతినిచ్చి తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలెఱపగలరు. జి. ఆర్ నాయుడు, 13, పెదారియార్ కోయిల్ వీధి, మద్రాస్-1.

సంతకంమీద అప్పులు!

రు 1,000/-వరకు యివ్వబడును. తేలికగా వాయిదాలమీద చెల్లించవచ్చును. ప్రభుత్వపు వడ్డీ వ్యాపార చట్టం క్రింద లైసెన్సుగలదు కావలసినవారు వ్రాయండి. PostBox 1759, Fort. Bombay-1.

పెండర్లు

1954-55 సంవత్సరమునకు, అనంతపురము జిల్లాబోర్డుకు కావలసిన స్టేషనరీ సామానులకు సీల్డు టెండర్లు 6-4-1954 తేది 3 గంటల లోపల వసూలోవలయును. టెండర్ల ప్రకటన దరఖాస్తుపైన పంపబడును.

యస్. భగవాన్‌దాస్, ఐ. ఎ. యస్ స్పెషల్ ఆఫీసరు.

అనంతపురం జిల్లా బోర్డు ఆఫీసు, 5.8-1954. అనంతపురం

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డిపార్టుమెంటువారిచే నడుపబడు ఆహార పలహారశాలలకు దిగువ వివరించిన సరకులు 1.5-1954 నుండి అరుమానములకు సప్లయి చేయుటకు సీల్డ్ కమర్షియల్ సూపరింటెండెంటు, (కేటరింగు (బ్రాంచి) దక్షిణ రైల్వే పార్కు టౌన్, మద్రాసు-3 వారి చే పిలువబడిన టెండర్లు కోరబడుచున్నవి.

(ఎ) పచారి సామగ్రి (బి) వంట నెయ్యి (ఆర్ మార్కు అయినవి, మంచిది.)

2. నిర్ణయించిన టెండరు ఫారము, పూరి వివరములతో, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగు) దక్షిణ రైల్వే, పార్కు టౌను, మద్రాసు-3 వారి ఆఫీసునుండి పొందవచ్చును. పై రెంటికి టెండర్లు వేరువేరుగా దాఖలు చేయవలెను. మొదటి (ఎ) టెండరు ఫారము 1 కి రు 10/- పది రూపాయలు వంతునను, రెండవ (బి) టెండరు ఫారము 1 టికి 5/- అయిదు రూపాయలు వంతునను ఫారములు ఖరీదు క్రింద యీ రైల్వే చీఫ్ కమర్షియల్ మరియు క్యాషియరుగారికి చెల్లించవలెను.

3. టెండరు ఫారములు ఇతరులకు తూర్చగూడదు. ఇంగుకు చెల్లించిన సొమ్ము తిరుగు యివ్వబడదు. టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది 5-4-54 విప్పుటకు ఆఖరు తేది 7-4-54.

4. మొదటి (ఎ) అయిటము టెండరుకు రు 1000/- వెయ్యి రూపాయలు వంతునను రెండవ (బి) అయిటము టెండరుకు రు 500/- అయిదువందల రూపాయలు వంతునను డిపాజిటు క్రింద సేమాస్టర్ మరియు క్యాషియర్ దక్షిణరైల్వే పార్కు టౌన్, మద్రాసు-3 వారికి 30-3-54 తేది మ. 3॥ గం॥ లలోగా చెల్లించి పొందిన రశీదు ప్రతి టెండరుకు జతపర్చి పంపవలెను. 30-3-54 మ॥ 3 గం. ల మీదట టెండరు ఫారములు యివ్వబడవు. సొమ్ము చెల్లించునపుడంతయు సదరు సొమ్ము టెండరుకు చెల్లించునదియు స్పష్టముగా తెలుపవలెను.

5. టెండర్లు తమ టెండరుతో జతాబడిపన్ను చెల్లించిన సర్టిఫికెటు నిర్ణయింపబడిన ఒరిజనలులో పంపవలెను. ఈ ఫారము పంపని టెండర్లు అంగీకరింపబడవు.

6. నెయ్యి పొదారణముగా డెలివరీ చేయవలసిన ప్రదేశము రాయపురం, మద్రాసు, అయినాకూడా కోయంబత్తూరు, ఈరోడ్డు, మధుర, తెనాలి, గుంతకల్లు, బెజవాడలకు డెలివరీ యిచ్చునట్లు వచ్చిన టెండర్లు కూడా గమనింపబడును.

7. తక్కువ టెండరును గాని మరియే టెండరునుగాని అంగీకరించు బాధ్యతను అడ్మినిస్ట్రేషన్ వారు వహింపరు, మరియు కంట్రాక్టును ఒకరికి కంటె యెక్కువమందికి యిచ్చుటకున్ను భాగములుగా అవసరమనితోచినచో, టెండరును అంగీకరించు అధికారముకూడా రిజర్వు చేసికొనియున్నారు.

మద్రాసు, 11-3-54. | చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,

రకరకాలవేత

అనంతపురం జిల్లా బోర్డు లోటు బడ్జెటు

ప్రత్యేక గ్రాంట్లు కావాలని అభ్యర్థన

అనంతపురం, మార్చి 11: జిల్లా బోర్డువారు కలెక్టరు శ్రీ భీమారావుదాసుగారి అధ్యక్షతన సమావేశమై పర్సనల్ అసిస్టెంటు శ్రీ టి. లక్ష్మీపతిగారు సమర్పించిన 1953-54 సంవత్సరానికి సవరింపబడిన బడ్జెటు, 1954-55 సంవత్సరపు బడ్జెటు అంచనాలున్ను ఆమోదించారు. బోర్డువారు కల్పించుకున్న ప్రణాళికలు అమలు జరుపుటకు, వ్యవహారాలు సామాన్యంగా జరగటానికి వీలుగా ప్రత్యేక గ్రాంటు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

1953-54 సంవత్సరానికి సవరింపబడిన బడ్జెటును రు. 5,12,500/-ల లోటుతో (సాధారణ పద్దుకింద) ప్రారంభింపబడి రు 2,13,400/-ల అదనపు సర్దుతో ముగిసినది. రాబడి రు 17,77,700/-లు ఖర్చు రు 10,72,000/-లు. ప్రాథమిక సవరింపబడిన పద్దు రు. 215800/-ల లోటుతో ప్రారంభమై రు 250700/-ల లోటుతో ముగిసింది. సాధారణ పద్దు కింద రాబడి ఎక్కువ అవటానికి గల కారణం బుణాలు, ప్రత్యేక గ్రాంటు పొందడమే. వీటి మొత్తం సుమారు రు. 11,25,000/-లు అయివున్నది.

1954-55 సంవత్సరపు బడ్జెటు అంచనా (సాధారణ పద్దుక్రింద) రు 218400-ల లోటుతో ప్రారంభమై రు 1,64,800/-ల లోటుతో ముగియగలదని భావించబడినది. ప్రాథమిక పద్దు రు 2,50,700/-ల లోటుతో ప్రారంభమైనది. లోటు గానే ముగియగలదు. (స్వ. వి.)

చిత్తూరుజిల్లా సరిహద్దు ప్రాంతాలు

చిత్తూరు, మార్చి 10: సరిహద్దు ప్రాంతాల విషయం విచారించేందుకు, ఆంధ్రప్రభుత్వంచే నియమింపబడిన శ్రీ డి. బసవరాజుగారు యిద్దరికి వచ్చి స్థానిక ప్రముఖులతో సంప్రదించారు. (ఈవార్త సంగ్రహముగా నిన్న ప్రచురింపడమైనది.)

సరిహద్దు ప్రాంతాలకు సంబంధించిన వివరాలు సేకరించుటకుగాను, శ్రీయుతులు ఆర్. బి. రామకృష్ణరాజు, కె. సి. వెంకటరాజు, ఆర్. వెంకటరెడ్డి, శ్రీ రాజశేఖరరెడ్డి, పి. రాజగోపాలనాయుడు, గారలతో ఒకటి అవధి కార సంఘమును యేర్పాటు చేసినట్లు తెలియవచ్చినది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. భార్గవరావుగారు నిన్న యిక్కడికివచ్చి, సరిహద్దు ప్రాంతాల విషయం, శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు ప్రభృతులతో సమాలోచించారు.

అగ్నిప్రమాదం

యిరబాలెంలో కందికుప్ప దగ్ధం

మంగళగిరి, మార్చి 8: ఇక్కడికి రెండుమైళ్ళ దూరంలోనున్న ఎర్రబాలెం గ్రామంలో ఒక రైతు తాలూకు 10 బండ్ల కందిగూడు తిరులబడిపోయింది. ఎవరో నిప్పంటించారని అనుమానింపబడుతున్నది.

చీరాల హైస్కూల్లో

చీరాల, మార్చి 8: మ్యునిసిపల్ బాలికోన్నతి పాఠశాలలో నిన్న సాయంకాలము అగ్నిప్రమాదము జరిగింది. లోపల బీరువాలయిన్న రికార్డులు తగలబడినవి. ఈ వార్త కమీషనరుగారికి తెలియగానే వారు పిబ్బందితో వచ్చి నిప్పును ఆర్పివారు. అగ్నికి వప్పము గలుగలేదు. కమీషనరు, పి. నాగభూషణనాయుడుగారు ఈ విషయంలో దర్యాప్తులు గావించుచున్నారు. (స్వ. వి.)

గుత్తిగ్రామం

గుత్తి, మార్చి 7: మొన్న అర్ధరాత్రి యీ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి 18 గడ్డివాములు తగులబడిపోయినవి. అనంతపురంనుంచి అగ్నిమాపక యంత్రములు వచ్చి మంటలు ఆర్పి, సమీపమందున్న ఇండ్లను కాపాడినది. స్థానిక న్యాయవాది శ్రీ వి. కొరిరెడ్డిగారు, పట్టగ్రామం కోలుపోయిన రైతులకు 100 రూ. లు విరాళమిచ్చారు. స్థానిక పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సభ్యులు యితర రైతాంగంవద్ద గడ్డి ప్రోగుచేసి సహాయపడ్డారు. శ్రీ పందా వారాయణప్ప ఎం. ఎల్. ఏ గారు, రైతాంగంవద్దంచి తెలుసుకొంటూ జిల్లాకలెక్టరుకు ప్రభుత్వానికి నివేదికలు పంపారు.

అత్తోటగ్రామం

తెనాలి, మార్చి 9: ఆదివారం మధ్యాహ్నం ఆరింటి గ్రామంలో అగ్నిప్రమాదంవల్ల 7 పూరిఇండ్లు, ఒక పశువులకొట్టం కాలిపోయినవి.

అగ్నిప్రమాదం వార్త తెలియగానే, తెనాలి అగ్నిమాపకదళం సబ్ ఆఫీసరు శ్రీ ఎస్. కె. ఎస్. ప్రకాశం వుగారు రెండుబళ్ళతో ఆ గ్రామం చేరి మంటలను అదుపులోకి తెచ్చారు.

నష్టం సుమారు 8 వేల రూ. ల వరకు ఉంటుందని అంచనా. స్వ. వి.

శ్రీ మాడా నరసయ్య

మధ్యదేశంలో తయారయ్యే పట్టు కాలుగుడ్డలు 1. ముతకరకము (Coarse) 2. మధ్యరకము 3. సన్నం (Fine) 4 (Superfine) సూపర్ఫైనరకము అవగా 1 వ నెంబరు నుండి 16 వ నెంబరు నూలుతో తయారగు గుడ్డలు. మధ్యరకము 17 వ నెంబరు నుండి 35 వ నెంబరు నూలుతో తయారగుబట్టలు, సన్నము బట్టలు 36 వ నెంబరునుండి 49 వ నెంబరు నూలుతో తయారగునవి. అతిసన్నం బట్టలు 50 వ నెంబరు మొదలు పై నెంబరు నూలుతో తయారగునవి. పైరకములలో చేనేత నిష్ణాతులు లన్నియు చౌక - వాణ్యము అంతయు కలిగియుండును. వీటిలో పాదాచేతి క్రిందకు ధోవతులు - చీరెలు మొదలగునవి నేస్తాయి పాదాచేతి తయారుచేయుటకు రెండూ అడ్డులు, రెండు పావు చెక్కలు చాలును

2. చాపచేతి - ఈ చేతియందు రెండు కంటె కంటె యెక్కువ సంఖ్యగల పోగులు పడుగు పేకలందు గలిసి అలుకొనియుండును. ఈ చేతిలో పడుగుపోగులు జంటగా గాని యెక్కువగా గాని కలియుండును. ఈ చేతిను పర్దాలకు- కర్పెట్టలకు, మొలపట్టీలకు ఉపయోగింతురు.

3. మూలచేతి.- ఈ చేతిపడి నుండి యెడమకు గా నియెడమునుండి కుడికి గాని చేయవచ్చును. ఈ చేతిను పర్దాలకు మొదలగు బట్టలను చేయుటకుపయోగింతురు. ఈ చేతిలో పడుగుపోగులు ఒక్కొక్కటి యును వరుసక్రమముగా పెట్లవలె రెండు పేక పోగులకు పైకిపోయి ఒక పేక పోగునకు క్రిందికిదిగును.

4. ఛాత్రి చేతి లేక హనికూంబ్.-ఈ చేతితో నెత్తెబ్బ రంధ్రములవలె ఎత్తుపల్లములు గలిగియుండును. కావ దీనికి ఛాత్రి చేతి అని పేరుకలిగెను. ఈ చేతి బట్టలు నీటినిపీల్చు శక్తిగలదిగా యుండుటవలన తువ్వాళ్లు, మేజా-పడకలపై పఱచుటకు నుపయోగింతురు. ఈ బట్టలు ముతుకనూలుతో నైనను, పురినూలుతో నైనను చేయుదురు. ఈ చేతిలో ఒక అంగుళమునకు పడుగు పోగులును పేకపోగులును సమముగా వున్నచో, గట్టి చిదరములుగా నేర్పడును.

5. జ్వలితి చేతి (Brighton Weave) ఈ చేతి ఎనిమిది పడుగు పోగులలోను ఎనిమిది పేకపోగులలోను చేయవలెనే కాని తిక్కువ పడుగు పోగులతో గాని పేకపోగులతో గాని చేయుటకు వీలు లేదు. ఈ చేతికుకూడ ముతుక నూలే వుపయోగించవలెను. ఈ చేతి, గుండలు గుండలుగా ఎత్తు పల్లములు గలిగి యుండును. కావ యిదికూడ ఛాత్రి చేతి వలెనే వుండును. ఈ చేతిబట్టలు కూడ నీటిని పీల్చు శక్తిగలిగి యుండును.

6. అటకలిచేతి (Huck-A-Back Weave) ఈ చేతి చూడగానే యితర చేతికును ఈ చేతికును గల భేదమును సులభముగా తెలుసుకొనవచ్చును. ఇందు కొన్ని పడుగుపోగులు-పేకపోగులు పాదాచేతివలె అల్లుకొనుచు మధ్య మధ్య కొన్ని పోగులు తేలియుండును. ఈ డిజైను ఎన్నిపోగులలో వయినను చేయవచ్చును. అయితే ఆరు పడుగు పోగులు, ఆరు పేకపోగులకు తిక్కువలో చేసినబట్ట బాగుండదు. పడుగు పేకలకు ఈ చేతికు ముతుకనూలే ఉపయోగించవలెను. పడుగువరుసకు పురినూలును. పేకకు మెత్తని ముతుకనూలు నుపయోగించిన యెడల బట్ట గట్టిగాను, మృదువుగాను వుండును.

7. మాక్ లినో వీవ్ (Mock Leno Weave) ఈ బట్ట పాడుగు వారచారలు చారలుగా సందులుండును. అందుచే దీనికి థిలజాలిక చేతి అందురు. ఈ బట్టలో సందులు బాగా కనుపడుటకు పక్కలో పోగులను ఒక్కొక్క ఈ వెలో మూడు గానీ అయిదు పోగులను-దాని ప్రక్క యీనె ఖాళీగాను యుండునట్లు అన్ని పోగులను పక్కలో తీయుదురు.

8. జవరణవాణి చేతి (Satin Weave) ఈ చేతి (డిజైను) చేయుటకు కనీసము ఒక రిపేటుకు అయిదు పేకపోగులు అయిదు పేకపోగులు కావలెను. ఈ చేతిలో పేకపోగు లొక్కదానికొకటి భేదముగా పనిచేయును.

9. బెడ్ ఫోర్డుకార్డ్ చేతి (Bed fordcord weave) ఈ చేతిలో గుడ్డ పొడవువైపున సమానమయిన మిట్టలు-పల్లములు ఉండును.

అంచుల చేతి శాలు గురకముల సులభమైన పరికరములతో చేయుచున్నారు. వీటికి పేర్లు- (1) బారల్ డాబి (2) లాటస్ డాబి (3) డ్రాబాయ్ డాబి (4) టాపెల్ డాబి- ఈ పరికరములన్నియు మగ్గము పైభాగమున అమర్చబడియుండును-వీటి వివరములు ఏమనగా: 1. బారల్ డాబి- ఈ పరికరము ఒక కొయ్య సిలిండరు మక లిగియున్నది. దీనియందు సాధారణముగ వాలుకోలలు మొదలు ఎనిమిది కోలలువరకు మాత్రమే కలిగి యుండును. ఈ డాబిలో ఎన్ని కోలలు ఉండునో అన్ని వ్యత్యాసమైన పడుగుపోగులను నిలిపిడుటలో ఎన్ని మేకులుగలవో అన్ని కోలలు ఉండును. ఈ కోలలు ఎన్ని వు